

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ


| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 268 | ది. 2-1-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 268 | Date : 2-1-2026 | Friday | Pages : 8 | Rs.1/- |




హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
**–హైదరాబాద్,జనవరి 1 (వార్తాప్రభ) :**

# రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల ఆకర్షణ

- ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా ప్రభుత్వ ప్రణాళికలు
- సూపర్ సిక్స్ హామీల అమలుతో పరుగులు తీస్తున్న సంక్షేమం
- జాతీయ మీడియాలో ప్రత్యేక కథనాలు



**అమరావతి, జనవరి 1 (వార్తాప్రభ) :** 2025 సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌కు ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించింది. రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం... అమరావతి రాజధాని నిర్మాణ పనులను పునఃప్రారంభించడం, భారీ పెట్టుబడులను ఆకర్షించడం, ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా ప్రయాణం వంటి కీలక పరిణామాలకు ఈ ఏడాది సాక్ష్యంగా నిలిచింది. ఎన్నికల హామీకి అనుగుణంగా రాజధాని పనులను పట్టాలెక్కించడం ఈ ఏడాదికే తలమానికంగా నిలిచింది. ఈ మేరకు జాతీయ మీడియా సంస్థ ఐఏఎన్ఎస్ ఓ కథనం వెలువరించింది. దాదాపు పదేళ్ల క్రితం ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన అమరావతి పనులను, 2025 మే 2న ఆయన చేతుల మీదుగానే మళ్లీ ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన కలల ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు తీసుకెళ్తున్నారు. హైకోర్టు, శాసనసభ, సచివాలయం, హెచ్ఓడీ టవర్ల వంటి రూ. 56,000 కోట్ల విలువైన ప్రాజెక్టుల పనులు తిరిగి మొదలయ్యాయి. 2028 మార్చి నాటికి ఈ పనులు పూర్తిచేస్తామని సీఎం ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో అమరావతిలో రెండో దశ భూ సమీకరణకు కూడా శ్రీకారం చుట్టారు. అమరావతిని అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో 'క్వాంటమ్ వ్యాలీ'గా అభివృద్ధి చేయాలనే ప్రణాళికలను ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహంలో విశాఖపట్నంలో గూగుల్ తన అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం ఒక మైలురాయిగా నిలిచింది. ఐఏఎన్ఎస్ వార్తా సంస్థ తన కథనంలో పేర్కొన్న ప్రకారం, ఈ పరిణామం విశాఖ రూపురేఖలను మార్చేస్తుందని ఐటీ మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. గూగుల్ ఐదేళ్లలో పెట్టనున్న 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 1.88 లక్షల మందికి ఉపాధి లభించనుంది. గత 16 నెలల్లో రాష్ట్రం 120 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 10 లక్షల కోట్లు) పెట్టుబడులను ఆకర్షించిందని ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ సదస్సులో ఏకంగా రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులతో 610 ఎంఓయూలు కుదిరాయి. రాష్ట్రంలో మూడు ఆర్థిక కారిడార్లను అభివృద్ధి చేస్తూ 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విశాఖపట్నం, అమరావతి, రాయలసీమ ప్రాంతాల్లో ఈ కారిడార్లు ఏర్పాటు కానున్నాయి. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించాలన్న 'సూపర్ సిక్స్' హామీని నిలబెట్టుకునే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సంక్షేమ రంగంలోనూ ప్రభుత్వం తనదైన ముద్ర వేసింది. 'తల్లికి వందనం' పథకం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ. 10,090 కోట్లు అందించారు. ఆగస్టు 15న ప్రారంభించిన 'స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. అలాగే, 'అన్నదాత సుఖీభవ' కింద 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6,310 కోట్లు జమ చేశారు. ఎన్టీఆర్ భరోసా కింద 63 లక్షల మందికి ఏటా రూ. 33,000 కోట్ల పింఛన్లు అందిస్తున్నారు. పరిపాలనలో పారదర్శకత కోసం వాట్సాప్ గవర్నెన్స్, విపత్తుల నిర్వహణలో డేటా ఆధారిత నిర్ణయాలు వంటి ఆధునిక పద్ధతులను ప్రభుత్వం అనుసరిస్తోంది. 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దే లక్ష్యంతో పీ4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని ప్రారంభించడం ఈ ఏడాదిలోని మరో విశేషం. మొత్తం మీద 2025 సంవత్సరం అభివృద్ధి, సంక్షేమం, భవిష్యత్ ప్రణాళికలతో ఏపీకి ఒక బలమైన పునాది వేసింది.

# అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణ.. ఏపీ సర్కార్‌కు హైకోర్టు నోటీసులు

- అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణ ఉత్తర్వులు రద్దు చేయాలంటూ హైకోర్టులో పిల్
- పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించిన ధర్మాసనం
- విచారణ నాలుగు వారాలకు వాయిదా




**అమరావతి,జనవరి 1 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల అనధికార, అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణకు చట్ట సవరణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ ప్రకాశం జిల్లా, చంద్రారెడ్డిపల్లె గ్రామానికి చెందిన చిన్నబోయిన హరికృష్ణ హైకోర్టును ఆశ్రయించారు. హరికృష్ణ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యం (పిల్)పై హైకోర్టు స్పందిస్తూ విచారణకు స్వీకరించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని పురపాలక, పంచాయతీరాజ్, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శులు, పురపాలక శాఖ కమిషనర్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్లకు నోటీసులు జారీ చేసింది. కేసు విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌ల ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది.

# ఎగ్జిబిషన్ సొసైటీ ప్రపంచ స్థాయికి ఎదగాలి

- హైదరాబాదును అత్యంత సేఫ్ సిటీగా తయారు చేస్తున్నాము
- ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ ప్రారంభ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు






**హైదరాబాద్,జనవరి 1 (వార్తాప్రభ) :** ప్రపంచీకరణ తర్వాత ప్రపంచం ఓ చిన్న గ్రామంగా మారిన నేపథ్యంలో ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ సొసైటీ ప్రపంచ స్థాయికి ఎదగాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గుర–ువారం సాయంత్రం హైదరాబాద్ నాంపల్లిలో ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత పాలకులు ఎగ్జిబిషన్ సొసైటీని ప్రోత్సహిస్తామని అనేక హామీలు ఇచ్చారు కానీ అమలు చేయలేదు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం సొసైటీ ప్రెసిడెంట్ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సొసైటీని పెద్ద ఎత్తున విస్తరింపజేసి ఆదాయం సృష్టించుకుని, ఎగ్జిబిషన్ సొసైటీ ఆలోచనలను సఫలీకృతం చేయాలన్న పట్టుదలతో ఉన్నారని వివరించారు. నుమాయిష్ హైదరాబాద్ నగరానికే కాదు తెలంగాణ రాష్ట్రానికి ఒక పెద్ద ఉత్సవం అని అన్నారు. సమాజానికి మేలు చేయాలన్న ఆలోచనతో ఉస్మానియా పట్టభద్రులు పబ్లిక్ గార్డెన్స్ లో మొదట 1938లో ఎగ్జిబిషన్స్ సొసైటీని ప్రారంభించారని వివరించారు. ఎగ్జిబిషన్ సొసైటీకి చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, కాటేజ్ , చేతివృత్తుల ఉత్పత్తిదారులు దేశం నలుమూలల నుంచి ఇక్కడ వచ్చి అమ్మకానికి పెట్టేవారు ఇది ఒక వ్యవస్థగా మొదలైంది అని తెలిపారు. ఇది కేవలం వ్యాపారం కాదు అనేక సంస్కృతుల మేలు కలయిక విభిన్న చేతివృత్తుదారులు వారి ఉత్పత్తులు కళా నైపుణ్యం ప్రదర్శనకు ఒక పెద్ద కేంద్రంగా మారడంతో క్రమక్రమంగా ఎగ్జిబిషన్ సొసైటీ పబ్లిక్ గార్డెన్స్ నుంచి 1936లో ప్రస్తుతం నాంపల్లిలో ఉన్న ప్రాంతానికి మారింది అన్నారు. కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు ఉత్పత్తిదారులు ఈ ఎగ్జిబిషన్ సొసైటీ కి వస్తారు శ్రీ రాజగోపాల చారి 1949 జనవరి మొదటి తేదీన స్వాతంత్రం అనంతరం ప్రారంభించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎగ్జిబిషన్ సొసైటీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని విద్యార్థుల చదువు, చేతివృత్తుల వారికి సహాయం అందించడం ప్రధానంగా మహిళా సాధికారతను దృష్టిలో పెట్టుకుని కమలాని పాలిటెక్నిక్ కళాశాలలు స్థాపించడం వంటి గొప్ప పనులు ఈ సొసైటీ చేయడం అభినందనీయం అన్నారు. లాభాపేక్ష లేకుండా పూర్తి నాణ్యతతో 19 విద్యాసంస్థలను సొసైటీ నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. హైదరాబాద్ వాసుల ప్రేమ, ఆప్యాయత, వాతావరణం, శాంతి భద్రతలు వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు హైదరాబాద్ నగరంలో స్థిరపడడానికి ఆసక్తి చెబుతున్నారని ఇక్కడ ఉన్న విద్య, వ్యాపారం కోసం వచ్చిన వారు ఇక్కడే స్థిరపడుతున్నారని హైదరాబాద్ నగరం పెద్ద ఎత్తున విస్తరిస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు. అన్ని వర్గాలు, మతాలు, ప్రాంతాల వారు వారికి కావలసిన విధంగా హైదరాబాదులో బతికే ఏర్పాటు చేసుకునే సౌకర్యం ఉందని డిప్యూటీ సీఎం అన్నారు. గ్లోబల్ సిటీగా ఎదుగుతున్న హైదరాబాద్ను అత్యంత సేఫ్ నగరంగా రూపొందించాలని ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. కాలుష్యరహితంగా, 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తు సరఫరా, పూర్తి శాంతి భద్రతలతో కూడిన నగరంగా హైదరాబాదును రూపొందించే ఆలోచనలో ప్రజా ప్రభుత్వం ఉందని తెలిపారు అందులో సొసైటీ సభ్యులు భాగం కావాలని విజ్ఞప్తి చేశారు. లండన్ లోని థీమ్స్ ఉన్నది అభివృద్ధి ద్వారా పరిసర ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందాయో అదేవిధంగా మూసి నదిలో మంచినీరు ప్రవహింపచేసి పునర్జీవనం కోసం రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని, మూసి పరిసర ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని డిప్యూటీ సీఎం అన్నారు. వాతావరణ కాలుష్యం మూలంగా ఢిల్లీ నగరంలో వారం రోజులు ఉండే పరిస్థితి లేదు ఆ పరిస్థితి హైదరాబాద్ మహానగరంలో తలెత్తకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. రాక్స్, శ్రీుఃఎం, పార్కుల తో కూడిన నగరం హైదరాబాద్ ఇవి భవిష్యత్తు తరాలకు భద్రంగా అందించాలని ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. నగరంలోని డీజిల్ బస్సులను దశలవారీగా బయటకు పంపి బ్యాటరీ బస్సులను ప్రవేశపెడుతున్నామని, ప్లాస్టిక్ రహిత నగరంగా హైదరాబాదును మార్చుతామని ఇటీవల సీఎం ప్రకటించిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. నగరం లోపల ఉన్న కాలుష్య కారకమైన ఇండస్ట్రియల్ పార్కులను అవుటర్ రింగ్ రోడ్డు బయటకు తరలించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు.

# సీఎస్ దంపతులకు టీటీడీ వేద పండితుల ఆశీర్వచనం



**విజయవాడ, జనవరి 1 (వార్తాప్రభ) :** ఆంగ్ల నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని సీఎస్ కె.విజయానంద్ దంపతులకు తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు ఆశీర్వచనం అందించారు. గురువారం సీఎస్ క్యాంపు కార్యాలయంలో టీటీడీ వేద పండితులు టీటీడీ క్యాలెండర్, డైరీ తో పాటు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు... కేసీఆర్ విమర్శలు దుర్మార్గం: ఏపీ మంత్రి ఆనం

**–తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌పై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఫైర్**



**అమరావతి, జనవరి 1 (వార్తాప్రభ) :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఏపీలోని కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధ కలిగించాయని, అవి దుర్మార్గమైనవని మండిపడ్డారు. గురువారం నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఆయన, కేసీఆర్ వ్యాఖ్యలకు ఘాటుగా బదులిచ్చారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు అని ప్రపంచమంతా కీర్తిస్తోంది. అలాంటిది... కేసీఆర్‌కు నచ్చితే ఎం? నచ్చకుపోతే ఎం?" అంటూ ఆనం మండిపడ్డారు. రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ నేతృత్వంలో సుపరిపాలన అందిస్తున్నామని, దీన్ని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు నిస్సిగ్గుగా ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని, కొందరు నాయకులు సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రామరాజ్యం ప్రారంభమైందని అన్నారు. తన నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఇంతటి సుపరిపాలన చూడలేదని, కొత్త సంవత్సరంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# జర్నలిస్టు సోదరులందరికీ నూతన సంవత్సరం శుభప్రదం కావాలి

- సమాజాన్ని చైతన్య పరచడంలో మీడియాదే కీలకపాత్ర
- వార్తాప్రభ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించి ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



**ఐతవరం,జనవరి 1 (వార్తాప్రభ) :** సమాజ హితం కోసం నిత్యం శ్రమించే జర్నలిస్టు సోదరులందరికీ నూతన సంవత్సరం శుభప్రదం కావాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆకాంక్షించారు. ఐతవరం గ్రామంలోని తమ స్వగృహంలో ప్రముఖ దినపత్రిక వార్తా ప్రభ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజాన్ని చైతన్య పరచడంలో మీడియాదే కీలకపాత్ర అనీ,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని కోరారు. ముఖ్యంగా వార్తలు ప్రచురించడంలో వార్తా ప్రభ దినపత్రిక తనదైన శైలిలో ప్రత్యేకతను చాటుకుంటుందని ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ ఛైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, వెల్లటూరు, టీడీపీ యువ నాయకులు పచ్చిగోళ్ళ బాలకృష్ణ, కూటమి నాయకులు,వార్తా ప్రభ దినపత్రిక బ్యూరో చీఫ్ పల్లా వెంకటరత్నం, ఇబ్రహీంపట్నం మండలం వార్తాప్రభ దినపత్రిక విలేకరి మరియు ఇబ్రహీంపట్నం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ హఫీజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సాంకేతికతను ఉద్యోగులు అలవర్చుకుంటే మెరుగైన ఫలితాలు

- మారుతున్న కాలంతోపాటు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి
- కే. ఎస్. విశ్వనాథన్, సంచాలకులు సమాచార పౌర సంబంధాల శాఖ





**విజయవాడ, జనవరి 1 (వార్తాప్రభ) :** సమయం ఆదాతోపాటు సులభతరంగా పనిచేయడానికి ఆధునిక సాంకేతికతను ఉద్యోగులు ఉపయోగించుకోవడం వల్ల మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే. ఎస్. విశ్వనాథన్ తెలిపారు. స్థానిక పండిట్ నెహ్రూ బస్టేషన్ ప్రాంగణం ఎన్టీఆర్ పరిపాలనా భవనం రెండో అంతస్థులోని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనరేట్ లో గురువారం నూతన సంవత్సరం సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే. ఎస్. విశ్వనాథన్ ఉద్యోగులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంచాలకులు కే. విశ్వనాథన్ ఉద్యోగులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం మాట్లాడుతూ మారుతున్న కాలంతోపాటు ఉద్యోగులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలైన కృత్రిమ మేథ (ఏఐ), చాట్ జీపీటీ, గూగుల్ జెమినీ లాంటి వాటిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. దీనివల్ల సమయం ఆదాతోపాటు పనిని సులభతరంగా చేయొచ్చన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగాగా ఈ శాఖలో చేరి స్వల్పకాలమే అయ్యిందని, గతంలో కంటే ఉద్యోగులు తమ పనితీరులో మెరుగైన ఫలితాలు కనపర్చారని కితాబిచ్చారు. ప్రెస్ రిలీజ్ లకే పరిమితం కాకుండా, కొత్త ప్రచార పద్ధతులను అవలంబించాలని, ఇందుకోసం ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఉద్యోగి కొత్త విషయాలను నేర్చుకుంటూ ముందుకెళ్లడం వల్ల శాఖ మరింత బలోపేతమై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్య సాధనకు చేరువకాగలమన్నారు. శాఖలో సిబ్బంది కొరత ఉన్నా, కొత్త జిల్లాలు ఏర్పడటంతో పని భారం పెరిగినా అందుబాటులో ఉన్న అధికారులు, సిబ్బందితోనే విజయవంతంగా తమ విధులు నిర్వర్తించడం అభినందనీయమని సంచాలకులు కే. ఎస్. విశ్వనాథన్ తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్లు పి. కిరణ్ కుమార్, ఐ. సూర్యచంద్రరావు, సీఐఈఓ. మధుసూధన, ఆర్ఐఈ డాక్టర్. టి. నాగరాజ, డిప్యూటీ డైరెక్టర్లు బి. పూర్ణచంద్రరావు, పి. వెంకట్రాజ్ గౌడ్, డి. రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు పి. రాజశేఖర్, ఏఎస్ వీరభద్రరావు, కే. నారాయణ రెడ్డి, కే. తిరుపాలయ్య, ఎస్వీ మోహన్ రావు, ఏవో పి. సుదర్శనరావు, జేఈవో నాగరాజు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జనవిజ్ఞానవేదిక క్యాలెండర్ ఆవిష్కరించిన తిరువూరు ఆర్డీఓ కె.మాధురి



**తిరువూరు,జనవరి 1 (వార్తాప్రభ) :** జనవిజ్ఞానవేదిక(్యూా) రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆర్డీఓ కె.మాధురి వారి కార్యక్రమంలో ఆవిష్కరించారు.ఈ క్యాలెండర్ సైన్స్ ఆవిష్కరణలతో, విద్యార్థుల లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచే విధంగా ఉందని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి యల్. గంగాధర్, ఉపాధ్యక్షులు యం.హరికృష్ణ, తిరువూరు కమిటీ సభ్యులు పి.శీనయ్య, యం.సుధాకర్, బి.సైదులు, పి.శోభన్ బాబు,కె.పాపారావు, యం.రమేష్,పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## పరిపాలనాధక్షతలో వారికి వారే సాటి




**విస్సన్నపేట,జనవరి 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల తహసీల్దార్ కే లక్ష్మీ కళ్యాణి మండల అభివృద్ధి అధికారి సిహెచ్ చిన్న రాట్నాలు, ఎస్ ఐ రామకృష్ణ మండల అభివృద్ధి కొరకు ప్రతి విషయంలోనూ కలిసి ముందుకు వెళ్ళటం సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతన ఆంగ్ల సంవత్సశీర సందర్భంగా ఒకరికి ఒకరు కేకు కట్ చేసి పరస్పర శుభాకాంక్షలు చెప్పుకోవడం జరిగింది. మీడియా కుటుంబాలకు సైతం కేకులు తో పాటు బిర్యానీ ప్యాకెట్లు అందించడం జరిగింది.

## పోటెత్తిన పుట్రేల



**విస్సన్నపేట,జనవరి 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో పుట్రేల గ్రామంలో కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం శ్రీ మారెమ్మ తల్లి అమ్మవారు ఆలయానికి ఆదివారం, గురువారం రెండు రోజులు కూడా సర్వ సాధారణంగా భక్తులు మొక్కులు తీర్చుకునేందుకు భారీగా రావడం జరుగుతోంది. నూతన ఆంగ్ల సంవత్సశీర సందర్భంగా మండలంలోని వైసీపీ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి పుట్టేలలో నివాసం ఉంటున్న గృహానికి వందలాది మంది ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు వెళ్ళటంతో రహదారులు వాహనాలతో బారులు తీరాయి. పలువురు వైసిపి పెద్దలు మద్ది రెడ్డికి ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తో పాటు కేకు కట్ చేసి సుగంధ పరిమళాలు వద్ద చల్లే పూలదండలతో పట్టు శాలువాలతో ఘన సన్మానాలు నిర్వహించారు.

## ఎంపీపీ కి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీడీవో



**విస్సన్నపేట,జనవరి 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గద్దల మల్లయ్యకు ఎంపీడీవో చిన్న రాట్నాలు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత ఎంపీపీ ఎంపీడి ఓ లు సంయుక్తంగా కేక్ కట్ చేశారు. అనంతరం పరస్పరం కేకు ఒకరికి అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవోలు శశి కుమార్ రామ్మోహన్ ఏవో ప్రసాద్ మండల ప్రజా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీసస్ క్రైస్ట్ చారిటబుల్ ట్రస్ట్ పేదలకు దుప్పట్లు పంపిణీ



**విస్సన్నపేట,జనవరి 1 (వార్తాప్రభ) :** స్థానిక జీసస్ క్రైస్ట్ చారిటబుల్ ట్రస్ట్ పాస్టర్ ఎం ఏసు రత్నం సారథ్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లెపాం లక్ష్మయ్య, ధనరాజు, సూరి రాజు,నాగరాజు, జ్ఞాన రత్నం, గాంధీ,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువలో ఎమ్మెల్యే కార్యాలయం

-కూటమి నేతలు, అధికారులు, ప్రజలతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు పంచుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**నందిగామ,జనవరి 1 (వార్తాప్రభ) :** స్థానిక ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయం ఆవరణ నూతన సంవత్సర శుభాకాంక్షలతో నిండిపోయింది.గురువారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎన్డీఏ కూటమి నేతలు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు, తెలుగుదేశం పార్టీ నేతలు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కార్యాలయానికి విచ్చేసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయానికి వచ్చిన ఎన్డీఏ కుటుంబ నేతలకు, నియోజకవర్గ ప్రజలకు, అధికారులు, పార్టీ శ్రేణులకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.కొత్త సంవత్సరం ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, అభివృద్ధి, సంక్షేమం తీసుకురావాలని ఆకాంక్షించారు. కూటమి పాలనలో ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, వివిధ దాల కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ లో ఘనంగా జరిగిన నూతన సంవత్సర సంబరాలు







**హనుమాన్ జంక్షన్, జనవరి 1 (వార్తాప్రభ) :** నూతన సంవత్సర వేడుకలు ఒక్కొక్కరు ఒక్కో రకంగా చేస్తుంటారు. హనుమాన్ జంక్షన్ సమీపంలో ఉన్న దీపక్ నెక్స్ జెన్ ఫీడ్ ఫ్యాక్టరీ లో గురువారం వేలాది కార్మికులు ఉన్న ఈ భారీ పరిశ్రమలో నెక్స్ జెన్ ఫ్యామిలీ మీట్ పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. కార్మికులకు సంక్రాంతి కంటే పెద్ద పండుగ ఇదేనేమో.ఉదయం నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నెక్స్ జెన్ ఎం డి, అడుసుమిల్లి వెంకట సుబ్రమణ్యం, ఫ్యాక్టరీ డైరెక్టర్ల సమక్షంలోనే సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటల పోటీలు,డాన్స్ పోటీలు వివిధ రంగాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు రక్తికట్టించాయి.నెక్స్ జెన్ చిన్నారులు ఎం. డి, సుబ్రమణ్యం మనుమడు, మనుమరాలు సైతం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని అహల్లాశీద కలిగించారు.పోటీల్లో గెలుపొందిన విజేతలకు గిఫ్టులు ఇవ్వటమే కాకుండా పాల్గొన్నవారికి కూడా బహుమతులు అందజేశారు. బహుమతులతో పాటు వేలాది రూపాయలు నగదు బహుమతులు కూడా అందించారు. నెక్స్ జెన్ కార్మికుల్లో ద్విచక్ర వాహశీన కూడా బహుమతులు పొందినవారు కూడా ఉన్నారు.మహిళా కార్మికులకు ప్రత్యేకంగా రంగవల్లుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో కార్మికుల కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు.

## చైర్మన్ చలసాని ఆధ్వర్యంలో అభిమానులు సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు





**హనుమాన్ జంక్షన్,జనవరి 1 (వార్తాప్రభ) :** జీవిత పరమార్థం తెలుసుకొని తనకున్నదానిలో సేవాకార్యక్రమాలు చేయాలని అప్పుడే దానికి అర్థం ఉంటుందని విజయా డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. నూతన సంవత్సర సందర్భంగా గురువారం హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని కాకాని కళ్యాణ మండపం చైర్మన్ చలసాని ఆంజనేయులు మిత్రులు అభిమానులు డైరీ ఉద్యోగస్తుల సమక్షంలో కేక్ కటింగ్ చేశారు. ఎవరు చేసే విధుల్లో బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తే సమాజానికి సేవ చేసినట్లేనని అన్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ పారి హౌజర్వెల్, హనుమాన్ జంక్షన్ పాలశీతల కేంద్రం మేనేజర్ మాగంటి హరిబాబు, జిల్లా డైరెక్టర్లు , సూపర్ వైజర్ లు, సొసైటీ అధ్యక్షులు ,వేతన కార్యదర్శిలు,పాత్రికేయ మిత్రులు పాల్గొని చైర్మన్ చలసాని ఆంజనేయులు పుష్ప గుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా కాకాని కళ్యాణ మంటపం లోని ఎన్ టి ఆర్,కాకాని వెంకటరత్నం నిలువెత్తు విగ్రహాలను చైర్మన్ చలసాని పూల దండలు వేసి నివాళులు అర్పించారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన గ్రామ కార్యదర్శి హరికృష్ణ కుమార్







**విసన్నపేట,జనవరి 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో గ్రామ కార్యదర్శి హరికృష్ణ కుమార్ ఎంపీడీవో చిన్న రాట్నాలు, మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## 6వ రోజుకి చేరుకున్న ఎన్ఎస్ఎస్ యూనిట్1, యూనిట్3 ప్రత్యేక శిబిరం

**నూజివీడు,జనవరి 1 (వార్తాప్రభ) :** రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ నూజివీడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేషనల్ సర్వీస్ స్కీం ప్రత్యేక శిబిరం 6వ రోజు గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా యూనిట్ వారీగా విజయవంతంగా కొనసాగింది. బోరవంచ గ్రామంలో ఉదయం 10 గంట గంటలకు ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిర కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ పీవీ లక్ష్మణరావు, పీవో బి. లక్ష్మణరావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. కార్యక్రమం ఎన్.ఎస్.ఎస్ సాంగ్‌తో ప్రారంభమై, అనంతరం స్థానిక రైతులతో పరస్పర చర్చా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పంటల నిర్వహణ, వ్యవసాయంలో డిజిటల్ సాంకేతికత ప్రాధాన్యత వంటి అంశాలపై చర్చ జరిగింది. రైతులు తమ అనుభవాలు, సమస్యలను విద్యార్థులతో పంచుకోవడంతో సమావేశం సార్థకంగా సాగింది. అనంతరం డిజిటల్ సాక్షరత మరియు వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు డిజిటల్ మాధ్యమాలను సురక్షితంగా వినియోగించుకోవడం, తప్పుడు వార్తలను గుర్తించడం, వ్యక్తిగత సమాచారం రక్షణ మరియు ప్రభుత్వ సేవలకు సంబంధించిన సమాచారాన్ని సరిగా పొందడం గురించి అవగాహన కల్పించారు.




గ్రామస్తుల నుండి ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. అదేవిధంగా రావిచర్ల గ్రామంలో ఆర్జీయుకేటీ ఎన్.ఎస్.ఎస్ యూనిట్-3 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం ఆరో రోజు విజయవంతంగా కొనసాగింది. ఉదయం ఎన్.ఎస్.ఎస్ సాంగ్‌తో కార్యక్రమాన్ని ప్రారంభించి, యూనిట్-3 ప్రోగ్రాం ఆఫీసర్ సత్యదేవ్ ఆధ్వర్యంలో గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. పర్యావరణ పరిరక్షణ మరియు పచ్చదనం అవసరాన్ని గ్రామస్తులకు వివరిస్తూ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో శిబిరాన్ని ఆర్జీయుకేటీ నూజివీడు డీఎస్‌డబ్ల్యూ (బాయ్స్) రాజేష్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏ.ఓ. లక్ష్మణరావు, చీఫ్ వార్డెన్ సురేష్ బాబు సందర్శించి వాలంటీర్ల సేవలను అభినందించారు. మధ్యాహ్న సెషన్‌లో వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి డిజిటల్ సాక్షరత మరియు వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కల్పించారు. స్మార్ట్ ఫోన్ వినియోగం, వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలు పొందే విధానం, సైబర్ భద్రత, తప్పుడు వార్తల గుర్తింపు వంటి అంశాలపై ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తుల నుండి మంచి స్పందన లభించింది. ఈ ఆరో రోజు సేవా కార్యక్రమాల ద్వారా గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం అందించామని సంబంధిత యూనిట్ల ప్రోగ్రాం ఆఫీసర్లు మరియు వాలంటీర్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలను ఐఐఐటీ నూజివీడు డైరెక్టర్ డా. అమరేంద్ర కుమార్ అభినందించారు.

## బార్ అసోసియేషన్ లో నూతన సంవత్సర వేడుకలు




**విజయవాడ లీగల్,జనవరి 1 (వార్తాప్రభ) :** నూతన సంవత్సరం సందర్భంగా న్యూ ఇయర్ వేడుకలను బెజవాడ బార్ అసోసియేషన్ లో ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా ఇస్కాన్ టెంపుల్ నుంచి పూజ శ్రీ చక్రధారి దాసు గారు వారి టీముతో విచ్చేసి భగవద్గీత జయంతిని జరిపించి హరే రామ హరే కృష్ణ కీర్తనలను ఆలాపించి రాధాకృష్ణులకు పుష్పార్చన జరిపించి ఈ కార్యక్రమానికి విచ్చేసిన జడ్జీలకు న్యాయవాదులకు ఈ నూతన సంవత్సరములో అందరూ అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీస్సులు అందించారు. తదుపరి, న్యాయమూర్తులు న్యాయవాదులు కలిసి నూతన సంవత్సర కేకును కట్ చేసి సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రెండవ అదనపు జిల్లా జడ్జి శ్రీ సత్యానంద గారు న్యాయవాదులు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. బెజవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎ కె భాషా గారు మాట్లాడుతూ, కొన్ని సంవత్సరాల తరువాత నూతన సంవత్సర వేడుకలు జరిపిస్తున్నామని ఈ కొత్త సంవత్సరం అందరికీ శుభాలని అందించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముద్దరబోయిన కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు





**నూజివీడు,జనవరి 1 (వార్తాప్రభ) :** నూజివీడు పట్టణంలోని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులు, నూజివీడు పట్టణ టీడీపీ మాజీ ప్రధాన కార్యదర్శి మోచర్ల కృష్ణంరాజు ఆధ్వర్యంలో ముద్దరబోయిన కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముద్దరబోయిన వెంకటేశ్వరావుని గజమాలతో సత్కరించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి, మిఠాయిలు తినిపించుకున్నారు. అదేవిధంగా శ్రీ గాయత్రి అకాడమీ వ్యవస్థాపకులు

## చెన్నైలో జరిగే సీనియర్ నేషనల్ పోటీలకు పియూసి మొదటి సంవత్సర విద్యార్థినులు




**నూజివీడు,జనవరి 1 (వార్తాప్రభ) :** ఈ నెల 4వ తేదీ నుండి 10 వ తేదీ వం-కు చెన్నైలో జరగబోవు సీనియర్ నేషనల్ పోటీలలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు ఎంపికలో భాగంగా 15వ తేదీ నుండి చిత్తూరులో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ సీనియర్ నేషనల్ కోచింగ్ క్యాంపులో పాల్గొన్న ఉమ్మడి కృష్ణాజిల్లా నూజివీడు క్రీడాకారులు వాకా రాహుల్ (విఐటీ యూనివర్సిటీ- ఏపీ) బేతాళ ప్రభుదీపిక (ఐఐఐటీ నూజివీడు), షేక్ ఆస్రా (ఐఐఐటీ నూజివీడు)లు ఎంపికయ్యారు. విశ్వవిద్యాలయం నుంచి చెన్నైలో జరిగే సీనియర్ నేషనల్ పోటీలకు ఎంపికైన విద్యార్థినులను నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య అమరేంద్ర కుమార్, పరిపాలనాధికారి డా. లక్ష్మణరావు, డీన్ అకడమిక్స్ డా. సాదు చిరంజీవి, పీడీ సుబ్బలక్ష్మి అభినందించారు.

## పేకాట శిబిరంపై దాడి...17 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్




**నూజివీడు,జనవరి 1 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై నూజివీడు డిఎస్పీ ప్రసాద్ మార్గదర్శకంలో, నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ కె. రామకృష్ణ ఆధ్వర్యంలో చాట్రాయి ఎస్సై రామకృష్ణకు రాబడిన సమాచారం మేరకు చాట్రాయి ఎస్సై, స్టేషన్ సిబ్బంది బూరుగుగూడెం గ్రామము శివారులో పేకాట శిబిరంపై దాడి చేసి 17 మందిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి రూ. 21,030/- నగదును, 19 మోటార్ సైకిల్స్ లను స్వాధీనం చేసుకుని చాట్రాయి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా చాట్రాయి ఎస్ఐ డి రామకృష్ణ మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులను కలగజేసే జూద క్రీడలను ఎవరైనా ప్రోత్సహిస్తే లేదా పాల్గొన్న అట్టి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జూదం ఏ రూపంలో ఉన్న ఉపేక్షించమని ప్రజలు వారి యొక్క ఆర్థిక ఇబ్బందులకు ఇబ్బందులు కలిగించే జూద క్రీడల యొక్క సమాచారాన్ని పోలీసు వారికి తెలియ చేయాలన్నారు. సమాచారం అందించినటు వంటి వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు.

# రిలేషన్షిప్ ది ఎసెన్స్ ఆఫ్ లైఫ్ పుస్తకావిష్కరణ...



**కూకట్ పల్లి, జనవరి1(వార్తాప్రభ):**రాందేవ్ రావు హాస్పిటల్‌లో జనవరి 1న ప్రముఖ రేఖి గ్రాండ్ మాస్టర్ లక్ష్మీ కమలాకర్ రచించిన రిలేషన్ షిప్స్ ది ఎసెన్స్ ఆఫ్ లైఫ్ పుస్తకాన్ని రాందేవ్ రావు హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డా. కమలాకర్, ఆసుపత్రి సీఈఓ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్లు, సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ పుస్తకం కనుమరుగవుతున్న మానవ సంబంధాలు అనే అంశం మీద రచించినట్లు తెలిపారు. జీవితం అనేది కేవలం సంఘటనల పరంపర కాదని, అది సంబంధాల ప్రయాణమని స్పష్టంగా వివరిస్తుంది అన్నారు. మన జీవితంలోని ప్రతి సంబంధం తల్లి అనే మొదటి బంధం నుంచి ప్రారంభమై, కుటుంబం, సమాజం, విలువలు, చివరికి దేవుడితో ఉన్న సంబంధం వరకు విస్తరిస్తుందని ఈ పుస్తకం తెలియజేస్తుంది అన్నారు. నేటి తరం మానవసంబంధాల మేల్కొలుపు అనే ప్రధాన అంశంతో ఆధునిక జీవనశైలి వల్ల సంబంధాల్లో ఏర్పడుతున్న అహంకారం, అపార్థాలు, తప్పుడు నిర్ణయాలు, సంభాషణ లోపం వంటి సమస్యలను ఈ పుస్తకం సున్నితంగా విశ్లేషిస్తుంది అన్నారు. సంబంధాలను ఎలా విలువైనవిగా మలచుకోవాలి ఎలా కాపాడుకోవాలి ఎలా ముందుకు సాగాలి అనే విషయాలకు మార్గదర్శకత్వం అందిస్తుంది అన్నారు. ఈ సందర్భంగా రచయిత మాట్లాడుతూ, ఈ పుస్తకం సరళమైన హృదయానికి చేరువైన భాషలో అన్ని వయస్సుల పాఠకులను దృష్టిలో ఉంచుకుని రచించబడిందని తెలిపారు. సంబంధాలు నియంత్రణతో కాదు, నమ్మకం, ఓపిక, సహనం, పరస్పర గౌరవం, మనసు విస్తృతితోనే నిలబడతాయని ఆమె వివరించారు. మానవ సంబంధాలు మన బాధ్యత కాదు అవి దేవుని బాధ్యత అన్న ఆలోచన పుస్తకానికి మూల భావమని తెలిపారు. ఈ పుస్తకంలోని ప్రత్యేకత ఏమిటంటే, రచయిత బంధువులు, స్నేహితులు, వైద్యులు, విద్యావేత్తలు, శ్రేయోభిలాషులు పంచుకున్న అభిప్రాయాలు, కవితలు, ఆలోచనలు ఇందులో చోటు దక్కాయి. సంబంధాలను కొందరు జీవితానికి దారి చూపే వీధి దీపాలుగా, మరికొందరు ఆత్మకు రెక్కలు ఇచ్చే బంధాలుగా, ఇంకొందరు దేవుడిచ్చిన వరాలుగా వర్ణించారు.

# వెన్నెల నవ్వింది" పుస్తక పరిచయ సభ



**హైదరాబాద్,జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె జడ్పీ హైస్కూల్లో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త, బాలబంధు శ్రీ గద్వాల సోమన్న విరచిత "పుస్తక పరిచయ సభ" త్యాగరాయ గానసభ, హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. కొత్త వత్సరం-2026 మరియు విశ్రాంత భూగర్భ గనుల శాఖ అధికారి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కవి సమ్మేళనం కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ ఛీఫ్, ఐ టి డా.నరసింహప్ప,వి. డి. రాజగోపాల్, కళాపోషకులు, విశ్రాంత అటవీ శాఖ అధికారి ఏ. ఎల్. కృష్ణరెడ్డి మరియు విచ్చేసిన ప్రముఖుల చేతుల మీద పుస్తకావిష్కరణ, పిదప పరిచయం జరుగడం గమనార్హం..అనంతరం బహు గ్రంథకర్త (88)గద్వాల సోమన్నను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిక్కి కృష్ణ , నాళేశ్వరం శంకరం,ఐఆర్ఎస్ జల్ది విద్యాధర్ రావు, ,ప్రముఖ సినీ డైరెక్టర్ రేలంగి నరసింహారావు మున్నగు వారు పాల్గొన్నారు. పుస్తక రచయిత గద్వాల సోమన్నను శ్రేయోభిలాషులు, మిత్రులు మరియు ఉపాధ్యాయులందరూ అభినందించారు

# ఎమ్మెల్యే గాంధీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, జనవరి1(వార్తాప్రభ):** 2026 నూతన సంవత్సర శుభ సందర్భంగా శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పి ఎ సి చైర్మన్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ నియోజకవర్గంలో ఎన్నో అభివ ృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మనిషిగా ప్రజల సేవకునిగా ఉండి ఎంతో అభివ ృద్ధి చేయుచున్నారు వారికి అధ్యక్షులు పురేందర్ రెడ్డి హ ృదయపూర్వకంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సర సందర్భంగా వివిధ ప్రభుత్వ అధికారులకు పత్రిక సోదరులకు మీడియా సోదరులకు కమిటీ సభ్యులకు కాలనీవాసులకు పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు అధ్యక్షులు జనంపల్లి పురందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాండవ క ృష్ణ జి.ప్రసాద్,రవి కిరణ్,శ్రీధర్ రావు, సూర్యనారాయణ,నాని తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో మిన్నంటిన నూతన సంవత్సర సంబరాలు

● కే.యం. ప్రతాప్‌కు శుభాకాంక్షల వెల్లువ ● కాంగ్రెస్ శ్రేణులు, సంక్షేమ సంఘాల నేతలతో సందడిగా మారిన ప్రతాప్ నివాసం ● ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతాప్









**.కుత్బుల్లాపూర్, జనవరి 1, (వార్తాప్రభ) :** నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. గురువారం రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ ని నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ వర్గాల ప్రజలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు:గురువారం ఉదయం నుండే ప్రతాప్ నివాసానికి కాంగ్రెస్ శ్రేణులు, బస్తీ సంక్షేమ సంఘాల నాయకులు మరియు కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పుష్పగు చ్ఛాలు అందజేసి, మిఠాయిలు తినిపించుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా:టీపీసీసీ ప్రచార కమిటీ కో-ఆర్డినేటర్ డాక్టర్ రామిశెట్టి రామకృష్ణారావు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ జలీల్ ఖాన్, సీనియర్ నాయకులు గరిగే రమేష్ ముదిరాజ్, షేక్ బాబు మియా, హరిబాబు, ఊరడి దాస్, షేక్ గౌస్, బుచ్చిరెడ్డి, వీరస్వామి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు గార శ్రీనివాస్, సుభాష్ నగర్ ఫేస్-1 సంక్షేమ సంఘం అధ్యక్షులు బిజిలి కృష్ణ, అల్మెలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యూనియన్ ప్రధాన కార్యదర్శి శాంతారావ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డితదితరులు పాల్గొని ప్రతాప్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కె.యం. ప్రతాప్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు, సమృద్ధి నిండాలని ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని, నియోజకవర్గ సమస్యల పరిష్కారంలో తాము ఎప్పుడూ ముందుంటామని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.

# బొడ్డు రవిశంకర్ జన్మదిన వేడుకలు






**కుత్బుల్లాపూర్/ దుండిగల్ జనవరి 1, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ బహదూర్పల్లి కమ్మసంగం అధ్యక్షులు బొడ్డు రవిశంకర్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమానికి కమ్మ సంఘం నాయకులు అభిమానులుపాల్గొని జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ కమ్మ సేవా సమితి అధ్యక్షులు, సాయినాద్ సొసైటి అధ్యక్షులు బొడ్డు రవిశంకర్ మాట్లాడుతూ... ప్రతినిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల ప్రజాసేవ చేస్తూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా అన్నా అంటే నేనున్నా నా సాయంషుక్తుల ఉంటానని తెలియజేశారు. బొబ్బ రంగారావు మాట్లాడుతూ బొడ్డు రవిశంకర్ ను భగవంతుడు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని దీవించారు. మునుముందు మరెన్నో ఉన్నత పదవులు రావాలని మనస్ఫూర్తిగా భగవంతుడుని వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పరుచూరి శివరాం ప్రసాద్, పరుచూరి దిలీప్ చౌదరి, వై వి రామకృష్ణ, సింగంనేని లక్ష్మీ నరసింహారావు, అక్కినేని వెంకటరామ సురేంద్రబాబు, చావా శ్రీనివాసరావు, కమ్మ రామకృష్ణారావు,పుట్టగుంట సాయి తులసి, హరి శంకర్ రావు, అట్లూరి వినయ్ కుమార్, వేమూరి శివప్రసాద్,చెరుకూరి సురేష్ బాబు, కిరణ్ కుమార్, పుట్టా నరేంద్ర కుమార్, కరివేద గిరిధర్ మరియు ఇతర కమ్మ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ నేతలు

**నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లుసీఎంకు శుభాకాంక్షలు తెలిపిన తోటకూర వజ్రేశ్ యాదవ్, కొలన్ హన్మంత్ రెడ్డి**



**హైదరాబాద్/కుత్బుల్లాపూర్, జనవరి 1 (వార్తాప్రభ) :** నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్ మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ భేటీలో, నాయకులు ఇరువురు సీఎం రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని, సీఎం నాయకత్వంలో ప్రజలందరికీ మేలు జరగాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు రాజకీయ పరిణామాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రితో వారు చర్చించినట్లు సమాచారం. నాయకుల విజ్ఞప్తికి సీఎం సానుకూలంగా స్పందిస్తూ, నియోజకవర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. తమ ప్రియతమ నేత, ముఖ్యమంత్రిని కలిసిన వారిలో జిల్లాకు చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు కూడా ఉన్నారు.

# త్వరలో రుణమాఫీ పై ప్రకటన చేయనున్న ప్రభుత్వం- శైలజ రామయ్యార్.



**హైదరాబాద్, జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చేనేత భవన్ కమిషనర్ కార్యాలయంలో గురువారం చేనేత, దేవా ధర్మదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ ను చెరుపల్లి సీతారాములు మాజీ ఎమ్మెల్సీ కలిసి పుష్ప గుచ్ఛం అంద జేసీ 2026 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ ను ఎలీలీణమాఫీ గురించి బ్యాంకు అధికారులతో మాట్లాడి రుణమాఫీ చేయించవలసిందిగా చేనేత సంఘం అధ్యక్షులు కోరారు. ఈ సందతరేగా ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్ బ్యాంకర్స్ తో మాట్లాడి తప్పకుండా వడ్డీ మాఫీ చేయడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఎలీలీణమాఫీకి కావలిసిన పదిహేను కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి కి లేఖ రాసి ఆమోదం పొందిందని, త్వరలో దీనిపై ముఖ్యమంత్రి ప్రకటన చేయనున్నారని ఆమె పేర్కొన్నారు. శైలజ రామయ్య ను కలిసిన వారిలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వనం శాంతి కుమార్ ఉన్నారు.

# సందర్శకులతో కళకళలాడిన ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ



**శేరింగంపల్లి జనవరి 1 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో నూతన సంవత్సరం మరియు ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ సందర్భంగా సందర్శకుల అధిక సంఖ్యా లో విచ్చేసారు. చేనేత హస్తకళా ఉత్పత్తులు కొనుగోలు చేసారు. శిల్పారామం ప్రకృతి అందాలను తిలకిం చారు. బోటింగ్,వాటర్ ఫాల్స్,విల్ఏజ్ మ్యూసియం ,బృందావన్, బర్డ్స్ పార్క్, ప్లే ఏరియా పరిసరాలను తిలకించారు. ఏంపీతే(త్తే లో సంజయ్ జోషి బృందం కథక్ నృత్య ప్రదర్శన,సంధ్య కార్తీక్ బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన,నృత్య భూమి డాన్స్ ఇన్స్టిట్యూట్ కటక్ వారి ఒడిసి మరియు సంబల్పూరి నృత్య ప్రదర్శనలు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల కూచిపూడి నృత్య ప్రదర్శన,సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ తంజావూర్ వారి గారడీ గోమ్బ్ నృత్యప్రదర్శనాలు ఎంతగానో అలరించాయి.



# వార్తాప్రభ హైదరాబాద్


# అథ్లెటిక్స్ ఆరోగ్యాన్ని, జీవన ప్రమాణాన్ని పెంపొందిస్తాయి

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, జనవరి 1, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద డిసెంబర్ 27,28 లో కరీంనగర్లో నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ కాంపిటీషన్ లో సత్తా చాటిన మేడ్చల్ జిల్లాకు చెంన నేషనల్ మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ సభ్యుల బృందం అధ్యక్షులు, వెటరన్ క్రీడాకారుడు మర్రి లక్ష్మణ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మర్రి లక్ష్మణ్ రెడ్డి కరీంనగర్ లో నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ కాంపిటీషన్ లోని వాకింగ్, రన్నింగ్, జావలిన్ త్రో, లాంగ్ జంప్, హై జంప్ వంటి భాగాలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను పరిచయం చేయగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ క్రీడాకారులను అభినంచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... అథ్లెటిక్స్ మనలోని మానసిక ధైర్యాన్ని పెంపొందించడంతో పాటు శారీరకధృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రత్నకుమార్, శ్రీలక్ష్మి, లక్ష్మణ్ రావు, కోశాధికారి డి.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గొట్టిముక్కల పుట్టినరోజు వేడుకలు.





**కూకట్ పల్లి, జనవరి1(వార్తాప్రభ):**రాజేశ్వరి ఓల్డ్ ఏజ్ హోమ్ లో గొట్టిముక్కల పెద్ద భాస్కర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని రాజేశ్వరి ఓల్డ్ ఏజ్ హోమ్ లో టిఆర్ఎస్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ పుట్టినరోజు సందర్భంగా ఆకాంక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వారు హాజరై కేక్ కటింగ్ చేశారు. అనంతరం ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఉన్న వారికి అన్నదానం పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు రాజేశ్వరి, ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామారావు,మురళి,హేమంత్,శ్రీనివాస్ శ్రీరామ్,సాయి,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు జన్మదిన వేడుకలు.



**కూకట్ పల్లి, జనవరి1(వార్తాప్రభ):**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు జన్మదిన వేడుకలు వెంకట్రావు నగర్ కాలనీలోని వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం క ృష్ణారావు,ఎమ్మెల్సీ కురుమయ్యగారి నవీన్ రావు, మాధవరం రంగారావు,జూపల్లి సత్యనారాయణ, వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు,సీనియర్ బిఆర్ఎస్ నాయకులు,మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## ఇటు భోగాపురం...
## పోలవరం...అటు అమరావతి

ఏపీలో కూటమి ప్రభుత్వం భవిష్యత్తు ఆలోచనలు ఎంతో ఆశాజనకంగా ఉన్నాయి. అదే విధంగా ఒక నిర్దిష్టమైన కాల పరిమితిని పెట్టుకుని మరీ ఏపీలో కీలక ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఏపీ ప్రభుత్వం చూస్తోంది. దానికి రానున్న రెండేళ్లను అత్యంత ప్రాముఖ్యమైనవిగా భావిస్తోంది. కూటమి ప్రభుత్వం 2024 లో అధికారంలోకి వచ్చింది. ఇక అభివృద్ధి ఫలితాలు అన్నీ 2026 నుంచి మొదలవుతాయని కూటమి పెద్దలు భావిస్తున్నారు. గత రెండేళ్ళుగా కూటమి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు పడిన శ్రమ అంతా 2026 నుంచి ఆచరణలోకి వస్తుందని జనాలకు సరైన ఫలితాలు అందుతాయని అంటున్నారు. భోగాపురంతో స్టార్ట్ : ఇక ఏపీలో అభివృద్ధి ఉత్తరాంధ్రా జిల్లా నుంచే శ్రీకారం చుడుతుందని చెబుతున్నారు. 2026 జూన్ లో భోగాపురం నుంచి తొలి విమానం ఎగరనుంది. అంటే కొత్త ఏడాది మొదలైన తరువాత సరిగ్గా ఆరు నెలల తరువాత అన్న మాట. ఒక్కసారి భోగాపురం నుంచి విమానం ఎగిరితే కనుక దాంతో పాటే అభివృద్ధి కూడా అందుకుంటుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. భోగాపురం విమానాశ్రయం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ డెస్టినీగా అభివృద్ధి చేస్తున్నారు. అతి పెద్ద ఎయిర్ పోర్టుగా కూడా ఇది మనుగడలోకి రానుంది. ఇక 2026 లో భోగాపురం పట్టాలు ఎక్కితే 2027లో సరిగ్గా జూన్ నాటికి పోలవరం కూడా పూర్తి అయి అందుబాటులోకి వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ మేరకు ఆ దిశగా యాక్షన్ ప్లాన్ అంతా సాగుతోంది అని అంటున్నారు. ఇక పోలవరంలో కొత్త డయాఫ్రం వాల్ 1034 మీటర్ల నిర్మాణం జరిగి 83 శాతం పూర్తి అయింది అని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఇక పోలవరం ప్రాజెక్టు పనులు నేటికి 87 శాతం పూర్తి చేశామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఒక్క ఏడాదిలోనే నిర్వాసితుల కోసం 1, 894 కోట్లు విడుదల చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం పనులు చేస్తూ, 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తామని మంత్రి స్పష్టంగా చెబుతున్నారు. అమరావతికి ముహూర్తం : ఇక ఇదే వరసలో ఏపీ రాజధాని అమరావతి కూడా 2028 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం గట్టి పట్టుదలగా ఉంది. ఆర్థిక వనరులకు ఇపుడు ఎలాంటి సమస్య లేదు, కేంద్రం సహకారం ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన డే వన్ నుంచి రాజధాని మీద పూర్తి ఫోకస్ పెట్టింది. దాంతో అమరావతి రాజధాని పనులు 2028 డెడ్ లైన్ గా పెట్టుకుని కంప్లీట్ చేసే ప్రాసెస్ అంతా శరవేగంగా సాగుతోంది అని అంటున్నారు.

## ప్రతిరోజు నీటి పరీక్షలు నిర్వహిస్తున్నాం

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిజనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతిరోజు నీటి పరీక్షలు నిర్వహించి ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందిస్తున్నామని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు నీటి పరీక్షలు నిర్వహిస్తున్నారని, పాత పైప్ లైన్లతో లీకేజీ సమస్యలు వచ్చే ప్రతి పైప్లైన్ లు మార్చి కొత్త పైప్ లైన్లు వేసి ఎక్కడ లీకేజీ లేకుండా నీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ ఉన్నారని, ప్రతి ఒక్కరికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా అవుతుందా లేదా అని ప్రతి రోజు అధికారులు నిరంతర పర్యవేక్షణతో నిర్ధారించుకుంటున్నారని, ప్రత్యేకంగా కొండప్రాంతాలలో త్రాగునీటి సమస్య లేకుండా ప్రతిరోజు అసిస్టెంట్ ఇంజనీర్లు, ఎమినిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలతో మాట్లాడి వారికున్న సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించుకుంటూ ఎటువంటి త్రాగునీటి సమస్యలు లేకుండా చూస్తున్నారని కమిషనర్ అన్నారు.

## కొండవీటి అకాడమీ లో చేనేత హ్యాండిక్రాఫ్ ప్రారంభం



**విజయవాడ పశ్చిజనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భావన ఋషి చేనేత హస్తకళ కార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో భవానిపురం కొండవీటి అకాడమీ లో చేనేత హ్యాండీక్రాఫ్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, చీరాల, మంగళగిరి, రాజస్తాన్ చేనేత కార్మికులు చేత మగ్గాలు ద్వారా నేర్చిన చీరలు, పంజాబీ డ్రెస్ వివిధ రకాల హ్యాండీక్రాఫ్ట్స్ ఈ ఎగ్జిబిషన్లో ప్రదర్శించారు .మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భవానిపురం ఏరియాలో ప్రతి సంవత్సరం ఈ ఎక్సిబిషన్ ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, బట్టు సురేష్, అందే సురేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి పచ్చవ మల్లికార్జున బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.50 లక్షలు విరాళం

**తిరుపతి, జనవరి 01 (వార్తా ప్రభ ప్రతినిధి)** : టిటిడి ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు చెన్నైకి చెందిన పొన్నయ్య నాగేశ్వరన్ రూ. 50 లక్షల విరా ళాన్ని అందించారు. ఈరోజు ఆయన క్యాంప్ కార్యాలయంలో టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడుని కలిసి విరాళం డిడి ని అంద జేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరన్ను ఛైర్మన్ అభినందించారు.

## రాష్ట్ర డి.జి.పి. హరీష్ కుమార్ని కసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెపిన నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు,







**విజయవాడ పశ్చిమ జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు,. రాష్ట్ర డి. జి.పి కార్యాలయ ంలో డి.జి.పి. హరీష్ కుమార్ గుప్తా ని మర్యాదపూర్వకంగా కలిసి "నూతన సంవత్సరం – 2026" నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నగర పోలీస్ కమిషనర్ తో పాటు డిప్యూటీ పోలీస్ కమిషనర్లు కృష్ణ కాంత్ పటేల్ , తిరుమలేశ్వర రెడ్డి, లక్ష్మి నారాయణ, శ్రీమతి కే.జి.వి.సరిత , శ్రీమతి కృష్ణ ప్రసన్న , శ్రీమతి షిరీన్ బేగం, డి.జి.పి. హరీష్ కుమార్ గుప్తాని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

## నగరాల హెల్త్ అండ్ వెల్ఫేర్ సొసైటీ క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ





**విజయవాడ పశ్చిమ, జనవరి1 : (వార్తా ప్రభ ప్రతినిధి)**నగరాల హెల్త్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 2026 క్యాలెండర్,డైరీల ఆవిష్కరణ కార్యక్రమం గురువారం చిట్టినగర్ లోని శ్రీ నగరాల సీతారామ స్వామి అమ్మవార్ల దేవస్థానం కళ్యామండపంలో ఘనంగా జరిగింది. అనంతరం నూతన సంవత్సర సెలబ్రేషన్స్ (కేక్ కటింగ్ కార్యక్రమం) ఘనంగానిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రజావైద్యశాల నిర్వాహకులు, సొసైటీ నాయకులు డాక్టర్ వి.శ్రావణ కుమార్ను అతిథులు, గౌరవ అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెజవాడ బార్అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కనిశెట్టి రంగారావు, స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం జాతీయ కార్యదర్శిరాంపిళ్ళ జయప్రకాష్ (జేపీ), వైసీపీ గుంటూరు పార్లమెంటరీ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ విచ్చేసి క్యాలండర్,డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతు నగరాల హెల్త్ అండ్ వెల్ఫేర్ సొసైటీ చేపడుతున్నారోగ్య, సేవా, సంక్షేమ కార్యక్రమాలను ప్రశంసిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా శ్రీనగరాల సంఘం అధ్యక్షులు నల్లాన సూర్యారావు, నగరాలుసంఘాల నాయకులు కామందులు నరసింహారావు, ఇలిపిళ్ళ మూర్తి, ఈది ఎల్లా రాజారావు, గూడెల శ్రీను, పోతిరమేష్, నాగోతి సింహాచలం, దుమ్మెద వెంకటేశ్వరరావు, బురాడ సత్యనారాయణ, ఒగిప్లి అప్పారావు, మరుపిహ్మనుమంతరావు, పిళ్ళా శ్రీనివాసరావు (పిసి), తమ్మిన సూర్యకుమారి, పనుకు రమ, కొరగంజి సత్యనారాయణ,సుకాసి కిరణ్, మరుపిళ్ళ రాజేష్, శీరం వెంకటరావు, శీరం మల్లేశ్వరరావు, బంక నాగమణి, రాళ్ళపూడి మాధవ, ఈదిబాబూరావు, రాంపిళ్ళ వాసు, బాయన శేఖర్ బాబు, రాయన శ్రీనివాసరావు, మజ్జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభీష్టం 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ



**విజయవాడ పశ్చిజనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజాభీష్టం నపత్రిక మల్టీ కలర్ తో రూపొంచిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ ఆవిష్కరించారు. మొగల్రాజపురం లోని శ్రీ రాఘవాచారి మీడియా అకాడమీ కార్యాలయంలో గురువారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగిం. ఈ సందర్భంగా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో క్యాలెండర్ ను తీసుకురావడం క్లిష్టతరమైనప్పటికీ అందమైన రంగులతో ప్రజాభీష్టం పత్రిక క్యాలెండర్ ను రూపొంచడం ప్రశంసనీయమన్నారు. ఎడిటర్ ఎం వి సుబ్బారావు మాట్లాడుతూ పత్రికను ప్రారంభించి 16 ఏళ్లు అయిందని, ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా మల్టీ కలర్ తో క్యాలెండర్ రూపొందించి విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచల జయరాజ్, ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు,సిటీ యూనిట్ ప్రెసిడెంట్ చావా రవి, స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ ( సామ్నా ) ప్రధాన కార్యదర్శి సిహెచ్ రమణారెడ్డి, జర్నలిస్టులు చౌదరి బాబు (ఆంధ్రజ్యోతి), శివరామకృష్ణ (సాక్షి), డి శ్రీనివాస్ (జనజ్వాల), ఎస్ గాంధీ, రమేష్ రెడ్డి, రవి కిరణ్ (ప్రజాభీష్టం స్టాఫ్) తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ వక్త డాక్టర్ సత్యనారాయణ బాబుకి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం





**గుడివాడ,జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గుడివాడ కి చెంన ప్రముఖ వక్త, కవి, రచయిత డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్ది) ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాంచారు. ఇటీవల జరిగిన జాతీయ స్థాయి కూచిపూడి నృత్య ఉత్సవాలు – 2025 సందర్భంగా ఆయన ఆ కార్యక్రమాన్ని రసవత్తరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లోకి ఎక్కిం. నిర్విరామంగా కార్యక్రమం యాంకర్ గా అలరించిన డా సత్యనారాయణ బాబు ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకొళ్ళ నారాయణ, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, పెలికాన్ హాస్పిటల్స్ అధినేత్రి డాక్టర్ వై. రోజా, రోటరీ ఇంటర్నేషనల్ అధ్యక్షులు వై నాగేశ్వరరావు, కూచిపూడి సిద్ధేంద్రయోగి కళాక్షేత్రం ఆచార్యులు వేదాంతం రాధేశ్యాం, ద్వారకా సాయి సేవా సమితి అధ్యక్షులు దండమూడి సీతారామస్వామి, మరీదు శ్రీనివాసరావు, జాతీయ నృత్య ఉత్సవాలు నిర్వహించిన కుమారి జయిన్య తదితరులు ::సువర్ణ స్వర సభా వాక్ భూషణ:: బిరుదు ప్రదానం చేసి డిసెంబర్ 21 న ఘనంగా సన్మానించారు. 14 గంటల నిరాటంకంగా సభా నిర్వహణ చేసిన సందర్భంలో ::ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్:: వారు కూడా ::సుప్రీం అవార్డ్ ఫర్ డిస్టింగిష్డ్ యాంకరింగ్:: అవార్డు విడుదల చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా ద్వారకా సాయి సేవా సమితి ఆధ్వర్యంలో గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము గురువారం ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంసా పత్రాన్ని డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు కు అందచేశారు. అలాగే సబా వాక్ భూషణ బిరుదు ప్రదానంతో విశిష్ట కళా పురస్కారం కూడా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అందచేశారు. సత్యనారాయణ బాబు 2500 సభలకు పైగా మాట్లాడిన అనుభవం ఉం. ముఖ్యంగా జీవిత చరిత్రలు రచయించడంలో నిష్ణాతులు. 300 పైగా ప్రముఖుల జీవిత చరిత్రలు రచించారు. పద్మశ్రీ గుత్తా మునిరత్నం నాయుడు, పద్మశ్రీ త్రిపురనేని హనుమాన్ చౌదరి, పద్మశ్రీ డాక్టర్ గోఖలే, చుక్కా రామయ్య, సినీనటుడు మురళి మోహన్, విజయ డెయిరీ చైర్మన్ మండవ జానకి రామయ్య, బందరు లడ్డు ఫేం తీపి తానీషా తాతారావు జీవిత చరిత్ర– 2 , యెర్నేని వంశ వృక్షం, యాకమూరు సుధీర్ టింబర్ డిపో నూకల లింగమూర్తి, సుధాకర్ పైప్స్ మీలా సత్యనారాయణ ఇలా వందలాది మంది విజేతల జీవిత చరిత్రలు రాసి 2018 లో బయోగ్రాఫర్ మరియు హ్యూమర్ రంగాలలో ఆయన గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. అలాగే విశాలాంధ్ర రాఘవాచారి, పిన్నమనేని కోటేశ్వరరావు చేతులు మీదుగా ::× సభా నిర్వహణ దక్ష×:: బిరుదును సొంతం చేసుకున్నారు. రాష్ట్రంలో ప్రముఖ లాఫింగ్ క్లబ్ గా పేరుగాంచి జబర్దస్త్ వంటి కామెడీ షో లకు బీజం వేసిన ప్రముఖ హాస్య రస సంస్థ నవ్వుల పొదరిల్లు వ్యవస్థాపక అధ్యక్షులుగా డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు ప్రజలకు వినోదాన్ని పంచి తన ఇంటి పేరు నవ్వుల పొదరిల్లు సత్యనారాయణ బాబు గా చేసుకున్నారు. గోసేవ, ఆధ్యాత్మిక రంగాలలో సేవలందిస్తున్న వారికి అనేక సంస్థలు వేలా సన్మానాలు చేసి గౌరవించుకున్నాయి. కళారంగంలో తెలుగు విశ్వవిద్యాలయం రూపొందించిన రంగస్థల నాటక విజ్ఞాన సర్వస్వం రచయితల్లో ఆయన ఒకరు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ త్రిసభ్య కమిటీ సభ్యులు. జేసీస్ క్లబ్ గవర్నింగ్ బోర్డు సభ్యులుగా పనిచేశారు. కోస్తాప్రభ, ఆంధ్రభూమి, ఉదయం, వార్త, వనితా జ్యోతి తదితర పత్రికలలో ఉపసంపాదక, సంపాదక బాధ్యతలు నిర్వహించారు. ఆయనకు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాంచిన సందర్భంగా గుడివాడ ప్రముఖులు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసారు. వారిలో గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ,అమరావతి బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాటూరి రంగనాథ్,పల్లెబాట రాజా, యార్లగడ్డ సుధారాణి, డాక్టర్ పొట్లూరి వంశీ, డా వై. రోజా, డాక్టర్ మాగంటి శ్రీనివాస్, త్రివేణి శంకర్ , నరహరిశెట్టి ప్రసాద్, ఆర్వీయల్ నరసింహారావు, డా చలసాని నవీన్, సరస్వతి క్షేత్రం పవన్ కుమార్, నవోదయ శ్రీనివాస్, వంగా శ్రీనివాస్, మట్టా రాజా, కోలవెన్ను కృష్ణా తదితరులు ఉన్నారు

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ని కలిసి శుభాకాంక్షలుతెపిన పలువురు



**విజయవాడ పశ్చిమ జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా గురువారం నగరానికి చెందిన పలువురు తెదేపా నాయకులు మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్నను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. 40 వ డివిజన్ అధ్యక్షులు చిన్న సుబ్బయ్య , సీనియర్ నాయకులు కామా దేవరాజు , సీనియర్ నాయకులు కొట్టేటి హనుమంతరావు , సీనియర్ నాయకులు సాదరబోయిన ఏడుకొండలు , ప్రత్యేకత శనేశ్వర స్వామి గుడి దేవస్థానం చైర్మన్ గణపా రాము ,సీనియర్ నాయకులు గుర్రంకొండ , 34 వ డివిజన్ అధ్యక్షులు అడ్డురి కొండ ,46 వ డివిజన్ అధ్యక్షులు పోతినేడి లోకేష్ , 47 వ డివిజన్ అధ్యక్షులు నాగోతి రామారావు, 46 వ డివిజన్ అధ్యక్షులు బెవరా జోగేశ్వరరావు ,45 వ డివిజన్ అధ్యక్షులు పేరం సత్యనారాయణ, 44 వ డివిజన్ అధ్యక్షులు బొడ్డుపల్లి శీను , బడుగు గణేష్ గారు, 43 వ డివిజన్ అధ్యక్షులు కొనికి కొండయ్య , ఏడుకొండలు, గోండెల చిట్టిబాబు , తిలకాల సుబ్బారావు , బెవరా సూర్యనారాయణ , నందం భవాని ప్రసాద్, సోమి వెంకటేశ్వర్లు, ఈశ్వర్, బాబి, కోటేశ్వరావు , సురేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విజయవాడ ను సూపర్ స్వచ్ లీగ్ సిటీ గా నిలబెట్టుకోవటం మనందరి బాధ్యత



**విజయవాడ పశ్చిమ జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**2025వ సంవత్సరంలో విజయవాడ, దేశంలోనే ప్రతిష్టాత్మక స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డ్స్ సూపర్ స్వచ్ అవార్డును అందుకోవటం ఎంతో గొప్ప విషయమని, ఈ సంవత్సరం కూడా విజయవాడ ను సూపర్ స్వచ్ లీగ్ సిటీలలో ఒకటిగా నిలబెట్టుకోవటం మనందరి బాధ్యత అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రజలందరూ కాలుష్యాన్ని తగ్గించే శగా హరితాంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేయాలని, రెడ్యూస్, రీ–యూస్, రీసైకిల్ పద్ధతులు పాటించాలని, ఇంటి వద్దనే తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బంకి అందించాలని, పర్యావరణహితమైన వస్తువులను వాడి సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నియంత్రించాలని, 2026 లో కూడా విజయవాడను ఉన్నతమైన స్థానంలో నిలబెట్టాలని కమిషనర్ ధ్యానచంద్ర ప్రజలను కోరారు.

## ప్రజా హితం కోరేది కళ్ళే ట్రస్ట్.

**కళ్ళే లలిత ట్రస్ట్ ద్వారా పేదలకు అల్పాహారం అందజేత.**




**విజయవాడ పశ్చిమ జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజాహితం కోరే విధంగా కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు కొనసాగుతున్నాయని ట్రస్ట్ సభ్యులు ముప్పూరి హరీష్ అన్నారు. అజిత్ సింగ్ నగర్ ప్రాంతంలోని ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం పేదలకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు హరీష్ పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అల్పాహారం అందజేశారు. కళ్ళే లలిత వీధిలో గత 49నెలలు నుండి ప్రతి నెల పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని ఉదయం వేళలో మంచి రుచికరమైన అల్పాహారం అందజేయడం జరిగిందని హరీష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్.జశ్విన్,జి.ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బందోబస్త్ విధులు నిర్వహిస్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికి కేక్ కట్ చేసిన నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు



**విజయవాడ పశ్చిమ జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూతన సంవత్సర ప్రారంభోత్సవం సందర్భంగా అర్ధరాత్రి నుండి బందోబస్త్ నిర్వహిస్తున్న క్రమంలో ఇంరా గాంధీ మునిసిపల్ స్టేడియం ఎదురుగా ఉన్న వ్యాస్ కాంప్లెక్స్ వద్ద కేక్ కట్ చేసి స్వాగతం పలికారు. అనంతరం అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు. కృష్ణ కాంత్ పటేల్, శ్రీమతి షిరిన్ బేగం, ఎస్.వి.డి.ప్రసాద్, ఏ.డి.సి.పి.లు. ఏ.సి.పి.లు ఇతర అధికారులు సిబ్బం పాల్గొన్నారు.

# 2026లో కృష్ణా జిల్లా మరింత అభివృద్ధి సాధించాలి

## .జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అధికారులు

**మచిలీపట్నం జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, 2026లో ఆయన నాయకత్వంలో కృష్ణా జిల్లా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.గురువారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు నగరంలోని జిల్లా కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయానికి విచ్చేసి కలెక్టర్ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, విద్యార్థులకు ఉపయోగపడే చిన్న సైజు బల్లలను పెద్ద మొత్తంలో అందించారు. జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు, కె.ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ హౌసింగ్ పీడీ పోతురాజు, బందరు, గుడివాడ, ఉయ్యూరు ఆర్డిఓలు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, బిఎస్ హేలా షారోన్, డిఆర్డిఏ, మెప్మా, ఐసిడిఎస్ పిడిలు హరిహరనాథ్, సాయిబాబు, ఎం.ఎన్ రాణి, కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి కూన రాంజీ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఉష, కలెక్టరేట్ ఏవో రాధిక, డిపిఓ జే అరుణ, ఉద్యాన, మత్స్య, పశుసంవర్ధక శాఖల అధికారులు జె జ్యోతి,





నాగరాజా, చిన్న నరసింహులు, సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతులు, వయోవృద్ధులు విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖల అధికారులు షేక్ షాహిద్ బాబు, ఫణి ధూర్జటి, జి రమేష్, కామరాజు, డిఇఓ యు వి సుబ్బారావు, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, డీఎస్ఓ జీ మోహన్ రావు, అగ్నిమాపక శాఖ అధికారి ఏసురత్నం, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, పర్యాటక శాఖ జిల్లా మేనేజర్ రామ్ లక్ష్మణరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వెంకటేశ్వర్ ప్రసాద్, మచిలీపట్నం, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, నజీర్, పలువురు తహసీల్దారులు తదితర అధికారులు జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు

## గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు




**ఇబ్రహీంపట్నం,జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండల పరిధిలోని కేతన కొండ గ్రామంలోని గ్రేస్ మినిస్ట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మోగులూరి ఎలీషా మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరములో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రపంచ దేశాలలో శాంతి, సమాధానము ఉండాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, రైతులు సంతోషంగా ఉండాలని, పంటలు బాగా పండాలని ,రాష్ట్ర ప్రభుత్వాల కొరకు, నాయకులు, అధికారుల కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. దేవుని దివ్యమైన కాపుదల, భద్రత అందరికీ ఉండాలని ఆశించారు.ముఖ్య అతిగా విచ్చేసిన గ్రామ నాయకులు కొమ్మూరి బాలకోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరములో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ మినిస్ట్రీస్ సెక్రటరీ సుమలత, పెద్దలు యోబు, మాణిక్యరావు, ప్రభుదాస్, హరీష్, రవి, నాగరాజు, డేవిడ్ రాజు , ప్రేమ్ సాగర్ , విశ్వాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

## పిల్లలకు ముస్తాబు కిట్లు పంపిణీ చేసిన సోషల్ అధికారి.



**మచిలీపట్నం జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా నందు ఉన్న ప్రీ మెట్రిక్ వసతి గృహములల్లో 1637 మంది విద్యార్థిని / విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు నూతన సంవత్సరము సందర్భంగా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సొంత నిధులతో 100 ముస్తాబు కిట్లు ను మినిస్టర్ , కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ జిల్లా రెవెన్యూ అధికారి సమక్షంలో 100 మంది పిల్లలకు ముస్తాబు కిట్లు ను అందచేయడం జరిగినది. ముస్తాబు కిట్లు నందు ఉన్న పరికిరాలు :- అద్దం ,దువ్వెన, సబ్బు, నెయిల్ కట్టర్, పౌడర్ , కొబ్బరి నూనె. చిన్నవయస్సులోనే పరిశుభ్రత ,క్రమశిక్షణ, వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, నేర్చుకునే సామర్థ్యాన్ని, విద్యార్థుల్లో పాజిటివ్ ఆటిట్యూడ్ చురుకుదనం పెంపొందిచుకోవటం ముస్తాబు కార్యక్రము ముఖ్య ఉద్దేశం.

## భక్తులకు దర్శనమిచ్చిన వెంకన్న..



**గుడ్లవల్లేరు:జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూతన సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకుని డోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో గురువారం స్వామివారు భక్తులకు దర్శనమిచ్చినమిచ్చారు. మెయిల్ మేనేజింగ్ డైరెక్టర్ పురిటిపాటి వెంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ ప్రత్యేక పూజలను నిర్వహించారు. జిల్లాలో నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కుబడుల్ని తీర్చుకున్నారు. తొలుత స్వామివారికి వేద పండితులు విశేషాభిషేకాలను చేపట్టారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు ఉన్నారు.

## చర్చిల్లో నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్ధనలు

### క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపిన పేర్ని కిట్టు

**మచిలీపట్నం జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**2026 నూతన సంవత్సరం సందర్భంగా గురువారం తెల్లవారుజామున నగరంలోని పలు చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గత కాలమంతా నీ రెక్కల కాపుదలలో మమ్మల్ని కాపాడావని.. ఈ నూతన యేడాది కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాచి కాపాడాలని క్రైస్తవులు యేసుక్రీస్తును ప్రార్ధించి వేడుకున్నారు. నగరంలోని పలు చర్చలకు వైఎస్సార్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కృష్ణమూర్తి (కిట్టు) తదితర నాయకులు వెళ్లి క్రైస్తవులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని రైలుపేటలో ఉన్న బేతేలు మినిస్ట్రీస్ చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న పేర్ని కిట్టు పాస్టర్ నేరెళ్ల వాల్టర్స్ ప్రేమ్ కుమార్ తో కసి నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. అలాగే మల్కాపట్టణంలోని ఎల్ఈఎఫ్, బైపాస్ రోడ్‌లోని జిజిఎం, మాచవరంలోని పెంతుకోస్తు, శారదనగర్‌లోని ఆర్ సి ఎం, ఈడేపల్లిలోని ది పెంతుకోస్తు చర్చిల్లో జరిగిన నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్థనల్లో పేర్ని కిట్టు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేర్ని కిట్టు మాట్లాడుతూ మన ప్రాంతంలో వరి సాగు చేస్తున్న రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని



వారి ఇబ్బందులు తొలగిపోవాలని ప్రార్థనలు చేయాలని క్రైస్తవులను కోరారు. వరి సాగు చేసే సమయంలో వర్షాలు, తుఫానులతో ఇబ్బంపడి పంటను రక్షించుకున్నా ప్రస్తుతం గిట్టుబాటు ధర రాక రైతులు ఇబ్బంపడుతున్నారని, గిట్టుబాటు ధర ఇచ్చేందుకు పాలకులకు మంచి బుద్ధిని ప్రసాదించాలని ప్రార్థించాలని కోరారు. ఈ పర్యటనలో పేర్ని కిట్టు వెంట వైఎస్సార్సిపి జిల్లా కోశాధికారి బందెల థామస్ నోబుల్, ఆ పార్టీ నగర ఉపాధ్యక్షుడు గూడవల్లి నాగరాజు, కోఆప్షన్ సభ్యుడు బేతపూడి రవి, పార్టీ నగర నాయకుడు బూరగ రామారావు తదితరులు ఉన్నారు.

## జనసేనలో చేరిన ఐజా గ్రూప్ చైర్మన్ గయాసుద్దీన్ (ఐజా)

### సామినేని ఉదయభాను సమక్షంలో జనసేనలో చేరిక




**విజయవాడ పశ్చిమ జనవరి 1: (వార్తా ప్రభ ప్రతినిధి)** జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను సమక్షంలో ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాసుద్దీన్ (ఐజా) జనసేన పార్టీలో చేరారు. గురువారం జగ్గయ్యపేటలోని ఉదయభాను కార్యాలయంలో గయాసుద్దీన్ జనసేన పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ విజయవాడలో రాజకీయాల్లో, ప్రజాసేవలో నిమగ్నమై ఉన్న మైనార్టీ నాయకులు గయాసుద్దీన్ జనసేన పార్టీలో చేరడాన్ని ఆహ్వానిస్తున్నామని అన్నారు. జనవరి ఒకటో తేదీ నుంచి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలు మేరకు గయాసుద్దీన్ జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఐజాకు సూచించారు. ముస్లిం మైనార్టీ వర్గాల్లో జనసేన పార్టీని మరింతగా బలోపేతం చేయాలని ఐజాతో చెప్పారు. జనవరి 4వ తేదీన ఐజ చేరికపై విజయవాడలో జరిగే కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగాగయాసుద్దీన్ మాట్లాడుతూ విజయవాడలో జనసేన పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానని చెప్పారు. అలాగే ముస్లిం మైనార్టీలలో జనసేనకు మరింత బలం చేకూర్చే లాగా తాను అహర్నిశం కృషి చేస్తానని అన్నారు. జనసేనలో ఐజా చేరిన సందర్భంగాపలువురు ముస్లిం మైనార్టీ ప్రముఖులు, నాయకులు ఐజాకు అభినందనలు తెలియజేశారు.

## 37వ రహదారి భద్రతా మాసోత్సవాల ప్రారంభం

## ఈ నెల 1 నుంచి 31వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు

**విజయవాడ, జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లాను రహదారి ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టి భాగస్వామ్యం అవసరమని.. ఈ నెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 37వ రహదారి భద్రతా మాసోత్సవాలు జరగనున్నాయని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. 37వ రహదారి భద్రతా మాసోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం కలెక్టరేట్‌లో రవాణా శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శిక్షణతో భద్రత, సాంకేతికత ద్వారా పరివర్తన ఇతివృత్తంతో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ మాసోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సమన్వయ శాఖల అధికారుల భాగస్వామ్యంతో ఈ మాసోత్సవాల సందర్భంగా వివిధ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వివిధ రకాల పోటీలు, ర్యాలీలు, సమావేశాలు వంటివి నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు




## జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్లజోళ్ళు పంపిణీ





**పెనుగంచిప్రోలు, జనవరి 1( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండలం లోని గుమ్మడిదుర్రు గ్రామంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 19 న నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించగా, కళ్లజోళ్ళు అవసరమైన 200 మంని

## పెన్షనర్ల

**జగిత్యాల జనవరి 1( వార్త ప్రభ)**:తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ రూపొందించిన

## సంక్షేమ పాలనకు ప్రతీక కూటమి ప్రభుత్వం

- ముందస్తు పెన్షన్ల పంపిణీతో పాటు లబ్ధిదారులతో న్యూ ఇయర్ వేడుకలు

- రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



## ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి-ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ.



**ముదినేపల్లి జనవరి 1 (వార్త ప్రభ)** రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ కార్యాలయంలో..నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎంపీపీ మాట్లాడుతూ కొత్త ఏడాది అందరికీ శుభం కలగాలని అయన ఆకాంక్షించారు.అలాగే ప్రతి ఒక్కరి కుటుంబంలో సుఖసంతోషాలు నింపాలని అందరూ బాగుండాలని కోరారు ఈ కార్యక్రమం లో మండల పరిషత్ అధికారులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు,వివిధ శాఖల అధికారులు,సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు,మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,ఎంపీపీ అభిమానులు,తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## రహదారి భద్రత పై విస్తృత అవగాహన కృంచా.... జిల్లా కలెక్టరు డికే బాలాజీ



**మచిలీపట్నం జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**.జిల్లాలో ప్రమాదాలు నివారించుటకు రహదారి భద్రతపై ప్రజలందరికీ విస్తృతంగా అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి క్యాంపు కార్యాలయంలో 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా గోడపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జనవరి 1 వ తేదీ నుండి 31వ తేదీ వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలని ఇందుకోసం రవాణా శాఖ అధికారులు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజల్లో విస్తృతంగా రహదారి భద్రతపై చైతన్యం తీసుకొని వచ్చి రహదారి ప్రమాదాలను నివారించాలన్నారు.వాహనాలు నడపడంలో శిక్షణతో భద్రత లభిస్తుందని అలాగే సాంకేతికత ద్వారా పరివర్తన చెందాలన్నారు. ఇందులో ముఖ్యంగా వాహనాల డీలర్లను, లారీ యజమానుల సంఘాలను, డ్రైవర్ శిక్షణ కేంద్రాలను భాగస్వాములు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి శ్రీనివాసరావు, డిపిటీవో వెంకటేశ్వర్లు, ఎంవిఐలు సిద్ధిక్, నాని, నారాయణస్వామి, సంగీతరావు ఏఎంవిఐ సోనీ ప్రియా తదితర రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్.




**మచిలీపట్నం జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**:గురువారం జడ్జి బంగ్లా నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి గోపి ని మర్యాదపూర్వకంగా కసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెపిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.

## పదవీ విరమణ చేసిన సిబ్బందికి సత్కారం



**ఇబ్రహీంపట్నం, జనవరి 01 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మునిసిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న ఔవుట్ సోర్సింగ్ లో తొమ్మిది మంది కార్మికుల పదవీ కాలం పూర్తి అవటంతో పదవీ విరమణ చేసిన సిబ్బందిని కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు ఘనంగా సత్కరించారు. గరికే కృష్ణ (డ్రైవర్), పొన్నార్స్ దుర్గ, గుంజ వెంకటేశ్వరరావు, సాతుపాటి రామారావు, పొదిలి బిక్షాలు, శ్రీరామ బక్కయ్య లను సన్మానించారు.పారిశుద్ధ్య కార్మికులతో కలిసి నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కటింగ్ చేశారు.అనంతరం నేడు పదవీవిరమణ పూర్తి చేసుకున్న వారిని శాలువా తో సత్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ చిట్టిబాబు

## నిరు పేదలకు దుప్పట్ల పంపిణీ...



**గుడ్లవల్లేరు:జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో కూరాడలో గురువారం వెంకట కోటేశ్వరరావు స్మారకార్థం నిరు పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా లయన్స్ మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్, లయన్స్ అధ్యక్షుడు పెరుమాళ్లు, లయన్స్ ప్రతినిధులు కల్యాణపు నవాబు, పరంధామయ్య, మోటేపల్లి సత్తిరాజులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం కు 50 వేల 116/ రూపాయలు విరాళం




**.పెనుగంచిప్రోలు, జనవరి 1( వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం పథకము నకు నెల్లూరు జిల్లా ,ఆత్మకూరు మండలం, నెల్లూరు పాలెం గ్రామం వాస్తవ్యులు చెరుకూరి శివ ప్రసాద్ నాయుడు పావని దంపతులు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నిత్య అన్నదాన పథకమునకు 50,116 రూపాయలు విరాళముగా ఆలయ అధికారులకు అందజేశారు.ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అంద చేశారు..

## పాఠశాల పనులలో ఆజాద్ చేదోడు వాదోడు....



**.పెనుగంచిప్రోలు, జనవరి 1( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు లోని శ్రీ స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధి పనులలో 1వార్డ్ మెంబర్ ఆజాద్ చేదోడుగా ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రధానోపాధ్యాయుడు నక్కా బాబురావు విధులలో ప్రవేశించి నప్పటినుండి దాతల సహాయంతో పాఠశాల రూపురేఖలు మారుతున్న విషయం తెలిసిందే. దానిలో భాగంగా పాఠశాల గేటుకు ఇరువైపులా ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టడానికి వీలుగా శాశ్వత ప్రాతిపదికపై ఇనుప పైపులను ఆజాద్ దగ్గర ఉండి గురువారం ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఆజాద్ స్వయంగా గేటు మరమ్మతులు చేయడమే కాక పాఠశాలలో ఒక అవసరం తీర్చడం కోసం తన సంపాదనలో కొంత భాగాన్ని పొదుపు చేస్తూ ఉండటం విశేషం...



అఖిల భారత యాదవ మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు చింకా నారాయణ రావు ని నూతన సంవత్సర సందర్భంగా సత్కరిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మినిమమ్ వేజ్స్ అడ్వైజరీ బోర్డు పూర్వపు డైరెక్టర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, మరియు స్టీల్ శ్రామిక సంఘం యూనియన్ టి యన్ టి యు సి జనరల్ సెక్రటరీ బొడ్డు పైడి రాజు యాదవ్ **వార్తా ప్రభ, విజయవాడ**

## సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టరుగా రామచంద్రరావు





**కాకినాడ, జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి):**సమాచార పౌర సంబంధ శాఖ,కాకినాడ జిల్లా నూతన డిప్యూటీ డైరెక్టరు,డిఐపిఆర్ఓ గా ఆర్.వి. ఎస్.రామచంద్రరావు గురువారం ఉదయం పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో సమాచార శాఖలో వివిధ దాలలో ఆయన సేవలు అంంచారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం స్టేట్ ఇన్ఫర్మేషన్ సెంటర్ అసిస్టెంట్ డైరెక్టరుగా పనిచేస్తున్న రామచంద్రరావు గత నెల 31వ తేదీన పదవీవిరమణ చేసిన డి. నాగార్జున స్థానంలో పూర్తి అదనపు భాధ్యతలపై కాకినాడ డిప్యూటీ డైరెక్టరుగా నియమితులైయ్యారు. పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయనకు పదవీ విరమణ చేసిన డిడి డి.నాగార్జున, కార్యాలయ సిబ్బం అభినందలు తెలియ జేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది ,మీడియా సహకారంతో ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం కృంచి ప్రజలు సద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తానన్నారు. అలాగే జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన వారందరికీ సత్వరం ,సమగ్రంగా అందేలా కృషి చేస్తానని తెలిపారు.అనంతరం ఆయన కలెక్టరేట్ లో జిల్లా కలెక్టరు షణ్మోహణ్ సగి, జాయింట్ కలెక్టరు అపూర్వ భరత్, డిఆర్ఓ లను మర్యాద పూర్వకగా కలిసినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

## సంక్షేమ పాలనకు ప్రతీక కూటమి ప్రభుత్వం

**- ముందస్తు పెన్షన్ల పంపిణీతో పాటు లబ్ధిదారులతో న్యూ ఇయర్ వేడుకలు**

**- రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**



**అనంతగిరి, జనవరి 01 ((వార్తా ప్రభ ప్రతినిధి):** అనంతగిరి (అల్లూరి సీతారామ రాజు జిల్లా):అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం టోకూరు పంచాయతీ పరిధిలోని రావివలస, ములియగూడ, పూలగూడ గ్రామాల్లో రాష్ట్ర జిసిసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించారు. మండల ప్రధాన కార్యదర్శి నరేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్థులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాట్లాడుతూ కిడారి శ్రావణ్ కుమార్, స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రారంభించిన సంక్షేమ బాటను నేడు నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రజల సంక్షేమమేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వృద్ధులకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000, ఒంటరి మహిళలకు రూ.4,000, వితంతువులకు రూ.4,000, చికిల్ సెల్ అనీమియా బాధితులకు రూ.10,000, పెరాలసిస్ వంటి కఠిన వ్యాధిగ్రస్తులకు రూ.15,000 పెన్షన్లు అందిస్తున్నామని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో అభివ ృద్ధి, సంక్షేమాలు నిలిచిపోయాయని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో మళ్లీ అభివ ృద్ధి పునరుజ్జీవనం పొందిందని అన్నారు. భవిష్యత్తులో ప్రతి కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం కల్పించే దిశగా మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని, నిరుద్యోగ యువతకు ఉపాధి-ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా కల్పిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు కనిపించగా, కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకు ఇది నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు చిట్టాం మురళి, బీజేపీ మండల అధ్యక్షులు సోమరాజు, మాజీ మండల అధ్యక్షులు బుజ్జిబాబు, మాజీ ప్రధాన కార్య దర్శి ఆనందరావు, స్టేట్ లేబర్ బోర్డు డైరెక్టర్ జోగులు, పార్లమెంట్ కార్యదర్శి సుందరరావు, స్టేట్ ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ కార్యదర్శి నిర్మల, మాజీ ఉపాధ్యక్షుడు దొన్ను, సీనియర్ నాయకులు వీరమళ్ళ, శివశంక రావు, (భీంపోలు శివ) గ్రామ అధ్యక్షుడు శ్యాం, టీడీపీ నాయకులు లక్ష్మణరావు, జగన్ దేముడు, గంగులు రమేష్, గణేష్, నగేష్, శ్యామ్, బాలు, చిరంజీవి, రవీంద్ర, గంగన్న, చంద్రరావు, రంజిత్, వెంకటి ఆనంద్, సోమన్న, నగేష్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## విజయనగరం సబ్ జైల్ ఆకస్మిక తనిఖీ



**విజయనగరం, జనవరి 01 ((వార్తా ప్రభ ప్రతినిధి):: :** జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ న్యూఢిల్లీ వారి యొక్క ఉత్తర్వులు మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయులు శ్రీమతి ఎం బబీత విజయనగరం సబ్ జైలును ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసినారు. కారాగారంలో ఉన్న ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించినారు. వీరికి పలు చట్టాలపై అవగాహన కల్పించినారు.ఖైదీల పట్ల సిబ్బంది గాని తోటి ఖైదీలు గాని ఎటువంటి వివక్షత చూపించరాదని గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ ను గూర్చి తెలియజేశారు. ఆ విధంగా ఖైదీల పట్ల విపక్షత చూపించిన యెడల కఠినమైన చర్యలు ఉంటాయని, ఆ విషయమై జైలు సూపర్డెంట్ గారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సబ్ జైల్లో కొనసాగుతున్న జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ లను తనిఖీ చేసిరి. జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్స్ నిర్వహిస్తున్న విధులను పర్యవేక్షించారు .జైల్ క్లినిక్లను సందర్శించే న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్లు నిర్వహిస్తున్న విధులను గురించి ఆరా తీశారు. జైలులో ఉన్న ఖైదీల వివరాలను ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు ఖైదీలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నేర ప్రవ ృత్తిని విడనాడాలని మారు మనస్సు పొంది మంచి పౌరులుగా మెలగాలని హితవు పలికారు. సకాలంలో న్యాయ సహాయము అందించడానికి జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్లను ఏర్పాటు చేశామని వాటిని సక్రమంగా కొనసాగించాలని తెలియ జేశారు. జైల్లో ఉన్న ముద్దాయిలకు ఉచిత న్యాయ సహాయము అందించడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య కర్తవ్యం అని తెలియజేశారు.రిమాండ్ లో ఉన్న ముద్దాయి లకు ఎవరు న్యాయవాది లేకుండా ఉండ కూడదని అట్టివారికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ న్యాయవాదిని ఉచితంగా అందిస్తుందని ఈ సందరేగా తెలియజేశారు. జైలులో అమలవుతున్న సౌకర్యాలు గురించి ఖైదీలను అడిగి తెలుసు కున్నారు. వంటగదిని భోజనశాలను పరిశీలించారు. మరియు స్టోర్ రూమ్ సందర్శించి వంట సరుకులను పప్పు దినుసులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ అకస్మిక తనికి తనిఖీలో భాగంగా నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి బి అప్పల స్వామి గారు, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శ్రీ ఏ కృష్ణప్రసాద్, సబ్ జైలు రీపరింటెండెంట్ కే ఎస్ ఎన్ మూర్తి లీగలేడు కౌన్సిల్స్ మరియు పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**సిబ్బంది అంతా ఒక కుటుంబంలా బాధ్యతతో పనిచేయాలి : జిల్లా ఎస్పీ నితిక పంత్**



**ఆసిఫాబాద్ాజనవరి:01 ((వార్తా ప్రభ ప్రతినిధి)** కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్స రం%--%2026 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, జిల్లా పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు నూతన సంవత్సరంలో ఆరోగ్యం, ఆనందం, సుఖసంతోషాలు మరియు సిరిసంపదలతో ఉండాలని హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల పట్ల జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించడమే పోలీస్ శాఖ యొక్క ముఖ్య బాధ్యత అని పేర్కొన్నారు. పోలీస్ అధికారులు ప్రజల ఆశలు, అంచనాలను అందుకునే విధంగా మానవీయ ద ృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. విధి నిర్వహణలో సమిష్టి క ృషితో పని చేయాలనీ అన్నారు.గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాదిలో కూడా సమిష్టి బాధ్యతతో, ఐక్యతతో, అంకితభావంతో, ఒక కుటుంబంలా కలిసి పనిచేస్తూ జిల్లా ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సిబ్బందిని కోరారు. క్రమశిక్షణ, నిబద్ధత, పరస్పర సహకారంతో విధులు నిర్వర్తిస్తే పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ డిఎస్పీ శ్రీ వాహీదుద్దీన్ , సర్కిల్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు, అన్ని పోలీస్ స్టేషన్ల సబ్ ఇన్స్పెక్టర్లు, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, ప్రత్యేక బ ృందాల సిబ్బంది మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాద్ ప్రెస్ క్లబ్ నూతన డైరీ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి



**హైదరాబాద్, జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి):** హైదరాబాద్ ప్రెస్ క్లబ్ 2026 సంవత్సరానికి రూపొందించిన నూతన డైరీ ని ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. సచివాలయంలోని ఆయన కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, వారి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తుందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా చెప్పారు. జర్నలిస్టులను అన్ని విధాల ఆదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్. విజయకుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల, ఉపాధ్యక్షులు ఏ .రాజేష్, అరుణ అత్తలూరి, జాయింట్ సెక్రెటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్దేల్లిబాపూరావు, ఈసీ సభ్యులు ఎన్ .ఉమాదేవి, మర్యాద రమాదేవి, రాజేశ్వరి కళ్యాణం, శంకర్ సిగ, ముత్యాల సత్తిబాబు, నాగరాజు వనం, ఎన్. శ్రీనివాసరెడ్డి ,అశోక్ దయ్యాల, అమిత్ బట్టు సహా హైదరాబాద్ ప్రెస్ క్లబ్ పూర్వ ప్రధాన కార్యదర్శి ఆర్. రవి కాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఇదే సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రెస్ క్లబ్ పన ఒక వినతి పత్రాన్ని పాలకమండలి సమర్పించిం. ముఖ్యమంత్రి దీనిపై సానుకూలంగా స్పంంచారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు విజయ కుమార్ రెడ్డి రమేష్ వరికుప్పల మొక్కను అందజేసి శాలువాతో ఈ సందర్భంగా సత్కరించారు

## అందరి ఆకాంక్షలు నెరవేరాలి

**ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు**



**ఇబ్రహీంపట్నం, జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి):** నూతన సంవత్సరంలో అందరి ఆకాంక్షలు నెరవేరాలని ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బి.డేవిడ్ రాజు అన్నారు. ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు పి.గిరి కుమార్ తో కలిసి కేక్ కట్ చేసి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంగొత్త ఆశలతో నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టిన అందరికీ మంచి జరగాలని, అందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఏవో బాషా, మాజీ అధ్యక్షుడు హాఫీజ్ ఖా, సభ్యులు నాగరాజు, మురళి, క్రాంతి, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు ప్రతి పనిలో విజయం సాధించాలి

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరింగంపల్ల,జనవరి 1 (వార్తాప్రభ):**నూతన సంవత్సరం ను పురస్కరించుకుని శేరింగంపల్ల డివిజన్ లోని పలు కాలనీల అసోసియేషన్ వారు సీనియర్ నాయకులు,కార్యకర్తలు,మిత్రులు శ్రేయోభిలాషులు అభిమానులు శేరింగంపల్ల కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కసి శాలువా కప్పి పుష్పగుచ్చాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కొత్త సంవత్సరంలో మీరు తలపెట్టిన ప్రతి పని విజయం సాధించాలని, మీ ఇంట్లిపాదికీ సుఖసంతోషాలను,ఆరోగ్య ఐశ్వర్యాలను అందించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ముదిరాజ్ వెల్ఫేర్ సొసైటీకి సౌండ్ బాక్స్ అందజేత

**వేములవాడ, డిసెంబర్ 01:(వార్తాప్రభ)** వేములవాడ పట్టణ ముదిరాజ్ వెలేరే సొసైటీ అసోసియేషన్ కు గురువారం ప్రముఖ న్యాయవాది, ముదిరాజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రేగుల రాజకుమార్ తన తండ్రి రేగుల పోశయ్య జ్ఞాపకార్థం సౌండ్ బాక్స్ ను అందజేశారు. ఈ సందర్భంగామాజీ అధ్యక్షులు పిల్లి రాజు మాట్లాడుతూ పోచయ్య స్మారకార్థం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. సంఘం అభివ ృద్ధికి ఆనాడు 1984లో ప్రారంభమైన ముదిరాజ్ వెలేరే అసోసియేషన్ అంచలు అంచగా అభివ ృద్ధి చెందిందనీ, ఎనలేని క ృషి చేసినటువంటి కీర్తిశేషులు రేగుల పోచయ్య ఆత్మ శాంతి చేకూరాలని కోరుకున్నారు. వారిపైన ఒక పాట కూడా పాడడం జరిగిందనీ, వారిని సూర్తిగా తీసుకొని వివిధ సంఘాలు ఇదే బాటలో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గౌరవ అధ్యక్షులు గొట్టం అంజయ్య, మామిండ్ల దేవయ్య, కనకయ్య, రేగుల రమేష్ బాబు, గొట్టం శంకర్, బొడిగ భూమయ్య, పిల్లి పరిశయ్య, ఏదుల అశోక్, మామిండ్ల అంజయ్య, గొట్టం దేవయ్య, రెడ్డవేని మోహన్, జంగపల్లి రమేష్, తునికి చంద్రయ్య,గొట్టం శ్రీనివాస్, గొట్టం శివ కుమార్, ఏదుల ఎల్లయ్య, రేగుల లక్ష్మీ నారాయణ, దయ్యాల అంజయ్య, మామిండ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

● ఎమ్మెల్యే రాము -సుఖదలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు, కూటమి శ్రేణులు.. అధికార ప్రముఖులు.. ● అభిమానులు రూపొందించిన 2026 -సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే.. ● దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే రాము దంపతులు..










**గుడివాడ,జనవరి 1 (వార్తాప్రభ) :** గుడివాడ టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో 2026 నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మరియు అధికార అనధికార ప్రముఖులు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము – సుఖద దంపతులకు.. పూల మొక్కలు, నోట్ పుస్తకాలు అందిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా రాజేంద్ర నగర్ లోని స్వగృహంలో దేవాదాయ శాఖ అధికారులు ఎమ్మెల్యే రాముకు శుభాకాంక్షలు తెలియచేశారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందించగా, క్రైస్తవ మత పెద్దలు, మైనార్టీ మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజా వేదికలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిమానులు పార్టీ నాయకులకు ఏర్పాటుచేసిన నూతన సంవత్సర భారీ కేక్ లను కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము కట్ చేశారు. అభిమానులు ఏర్పాటు చేసిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను ఎమ్మెల్యే రాము ఆవిష్కరించారు. వేడుకల్లో భాగంగా దివ్యాంగ చిన్నారులు ఎమ్మెల్యే రాము దంపతులకు ప్రత్యేకంగా రూపొందించిన బహుమతులను అందించారు. వారితో కలిసి ఎమ్మెల్యే రాము దంపతులు న్యూ ఇయర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ ఎన్నో ఆశలు, ఆనందాలు, సంతోషాలను మోసుకువస్తున్న కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నామన్నారు. నియోజకవర్గ ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరికీ ఎమ్మెల్యే రాము నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన ఏడాది ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ, సంతోషాలు, ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గుడివాడ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి అందరి భాగస్వామ్యంతో కృషి చేస్తామని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఆర్డీవో బాలసుబ్రమణ్యం, కమిషనర్ మనోహర్, గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మ సీనియర్ టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, పలువురు ప్రముఖులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు ఎమ్మెల్యే రాము దంపతులకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పిన వారిలో ఉన్నారు.

## రైతులకు.. కార్మికులకు మేలు జరగాలి

### - మున్సిపల్ మాజీ చైర్మన్ నుగలాపు



**గుడివాడ,జనవరి 1 (వార్తాప్రభ) :** స్థానిక ఆటోనగర్‌లోని శ్రీ శ్రీనివాస ఆటో ఇంజనీరింగ్ వర్క్స్ ప్రాంగణంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ నుగలాపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను శ్రీనివాసా ఇండస్ట్రీ డైరెక్టర్ నుగలాపు సురేష్‌బాబు ఘనంగా నిర్వహించారు. తొలుత కార్మికుల సమక్షంలో 2026 నూతన సంవత్సర కేక్‌ను నుగలాపు కట్‌చేసి శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నుగాలాపు మాట్లాడుతూ ఈ ఏడాది కూడ రైతులకు, కార్మికులకు, రైతులకు మేలు జరగాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నుగలాపు సేవా సమితి సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుస్తుల పంపిణి అభినందనీయమం

### –టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు గుత్తా చంటి



**గుడివాడ,జనవరి 1 (వార్తాప్రభ) :** గురువారం గుడివాడ మం॥ బొమ్ములూరు గ్రామంలో రూపాంతర మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో వార కోటేశ్వరమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు బొడ్డు రాణి, ఐన్నాల విన్ని, సునీతల సహకారంతో సంఘం లోని మహిళలకు చీరలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు గుత్తా శివరామకృష్ణ (చంటి) మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా ప్రతి ఒక్కరి కుటుంబం సుఖ సంతోషాలతో ప్రతి ఒక్కరితో స్నేహభావంతో మెలగాలనీ ఆకాంక్షించారు. తొలుత కేకు కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సంఘం మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ దారం నాగరాణి, చర్చి పాస్టర్ ఆనంద్, డొక్కు లక్ష్మి మరియు సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు



**గన్నవరం,జనవరి 1 (వార్తాప్రభ) :** నూతన సంవత్సరం సందర్భంగా టీచర్స్ యూనియన్ నాయకులు ఇతర ఉద్యోగులు, ప్రముఖులు గురువారం గన్నవరం రాయనగర్ లోని జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి కి వారి గృహంలో సంఘం క్యాలండర్, మరియు డైరీనీ పూల బోకెలు ఇచ్చి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారందరికీ ధన్యవాదములు తెలిపిన జడ్పిటిసి ఎలిజబెత్ రాణి.

## సమిష్టిగా కృషి చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలి : శాసనసభ్యులు యార్లగడ్డ




**గన్నవరం,జనవరి 1 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పిలుపునిచ్చారు. గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గురువారం ఉదయం గన్నవరం మండల టిడిపి ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులతో కలిసి యార్లగడ్డ కేకు కోసి కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే యార్లగడ్డ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంటరీ కమిటీకు గన్నవరం నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం పొందిన ఏడుగురు కమిటీ సభ్యులను ఈరోజు యార్లగడ్డ సన్మానించారు. అనంతరం గన్నవరం నియోజకవర్గం నుండి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎంపిక చేసిన 50 మంది ఉత్తమ కార్యకర్తలకు గౌరవ సూచకంగా సర్టిఫికెట్లను అందచేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా కార్యకర్తలు ఎదురొడ్డి నిలిచి తెలుగుదేశం పార్టీని నిలబెట్టారని కొనియాడారు. గత ఎన్నికల్లో వైసీపీ మెజార్టీ వచ్చిన గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే రోజుల్లో టిడిపి మెజార్టీ సాధించేలా కృషి చేయాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా ముందుకు సాగుతున్నట్లు పునరుద్ఘాటించారు. నియోజవర్గంలో నాలుగు భవనాలు కట్టి పది రోడ్లు వేస్తే అభివృద్ధి అనుకోవటం భావ్యం కాదని చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే నియోజకవర్గం అభివృద్ధి చెందినట్లుగా భావించాల్సి ఉంటుందన్నారు. గన్నవరం నియోజకవర్గంలో అంకితభావంతో పనిచేసిన అన్ని వర్గాల నాయకులకు పార్టీ పదవుల్లో స్థానం కల్పించామని తెలిపారు. నామినేటెడ్ పోస్టుల్లో నియోజకవర్గానికి తీరని అన్యాయం జరిగిందని ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లినట్టు యార్లగడ్డ వివరించారు. బడుగు బలహీన వర్గాలకు ప్రతినిత్యం కల్పిస్తూ పేదవారిని సైతం మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని ఎమ్మెల్యే వెంకట్రావు పేర్కొన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన బాలయోగిని లోక్సభ స్పీకర్ గా చేసిన సంగతిని సందర్భంగా గుర్తు చేశారు. బుడమేరు ఆక్రమణలను తొలగించేందుకు నాయకులు, కార్యకర్తలు అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే సూచించారు. గడచిన ఏడాది కాలంలో ఎన్నో ప్రజా సమస్యల పరిష్కరించామని ఇదే స్ఫూర్తితో నూతన సంవత్సరం ప్రజా సమస్యల పరిష్కరిస్తూ ప్రజలకు మరింత చేరువకావాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ ఉద్యోగులు, పోలీస్ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు రూపొందించిన క్యాలెండర్లు డైరీలను ఎమ్మెల్యే యార్లగడ్డ ఆవిష్కరించారు.

## జై భీమ్ హెల్పింగ్ హాండ్స్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




**నూజివీడు,జనవరి 1 (వార్తాప్రభ) :** నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ సమాజ సేవకు నిబద్ధతతో ముందుకు సాగుతున్న జై భీమ్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో అవసరమైన వారికి సహాయం అందించడం, యువతను సేవాభావంతో ముందుకు నడిపించడం వంటి కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. జై భీమ్ హెల్పింగ్ హాండ్స్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి, అనేక మందికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, యువత ఉత్సాహంగా పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు పరస్పరం తెలియజేశారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ కే. నాగేశ్వరావు (విద్యుత్ శాఖ), ఎం. సాగర్ బాబు (ఎస్ఐ), లంకపల్లి వెంకట్, బడుగు కిషోర్, పి. సుబ్బారావు తదితరులు పాల్గొని కార్యక్రమానికి విశేష సహకారం అందించారు.

## ఎమ్మెల్యే పంతం నానాజీ ఇంట ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**కాకినాడ రూరల్,జనవరి 1 (వార్తాప్రభ) :** నూతన సంవత్సరం వేడుక సందర్భంగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తమ అభిమాన నాయకుడికి శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివచ్చిన అభిమానులు ,ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రభుత్వ అధికారులతో కిటకిటలాడింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ సందడి కొనసాగింది. నియోజకవర్గం నుంచి తరలి వచ్చిన అభిమానులు,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు,వివిధ నామినేటెడ్ పోస్టుల్లో ఉన్న డైరెక్టర్లు గజమాలలతో ఎమ్మెల్యే నానాజీని ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దీంతో గొడారిగుంట ప్రాంతం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది ఎమ్మెల్యే పంతం నానాజీతో ప్రజలకు ఉన్న అనుబంధం ఈ సందర్భంగా మరింత స్పష్టంగా కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రవంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన నూతన సంవత్సర వేడుకలు



**హనుమాన్ జంక్షన్,జనవరి 1 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లో ప్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ శ్రీదేవి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు వైభవంగా నిర్వహించారు. ముందుగా సత్యప్రసాద్ శ్రీదేవి దంపతులు జ్యోతిని వెలిగించి కేక్ కట్ చేశారు. అనంతరం ఉపాధి ఉపకరణాలైన తోపుడు బండిని దుట్టా కృష్ణ వేణి కి అందించారు. కుడుమల దుర్గ కు టిఫిన్ బండిని అందించారు. ఆదిత్య స్కూల్ కు నిర్వహణలో భాగంగా 5,000 వేల రూపాయలు, విద్యార్థు లైన తలారి మీనాక్షి కి 10,000 వేల రూపాయలు, ముత్యాల అజయ్ చంద్ కు 10,000 వేల రూపాయలు అందించారు. అలాగే ఈ ప్రాంతంలో నామినేదడ్ పదవులు పార్టీ పదవులు పొందిన కాకులపాడు డి సి చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, గన్నవరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముశీన్నగి బాబూరావు, పార్టీలో ఉన్నత పదవులు పొందిన గండేపూడి నితీష్, మొవ్వా వేంకటేశ్వరరావు ను సన్మానించారు. సామాజిక సేవలో తనవంతు కృషి చేస్తున్న మమతల పందిరి ఎడ్మిన్ లంక రమేష్ ను సన్మానించారు. 50 సంవత్సరాలు గా రి కార్మికుడిగా తన జీవితాన్ని అంకితం చేసిన రి యూనియన్ ప్రెసిడెంట్ రాములును సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంకా రిటైర్డ్ ప్రిన్సిపాల్ డి వి రమణ, విశ్వకవి ముఖర్జీ,వీరమాచినేని బుజ్జి, మేదేపూడి రామమోహన్ రావు,కడగల శ్రీనివాసరావు, జాస్తి భూపతి, గొట్టాపు వాసు,వడ్డిల్లి లక్ష్మీ, యనమదల సుధాకర్, ముత్యాల సువర్ణరాజు, జాన్ బాషా, అల్లంశెట్టి శ్రీనివాస రావు, గారపాటి విజయలక్ష్మి,పాలడుగు అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మరింత మెరుగైన సేవలు అందించాలి: జిల్లా ఎస్పీ. బిందు మాధవ్



**కాకినాడ,జనవరి 1 (వార్తాప్రభ) :** జిల్లా పోలీసు కార్యాలయములో జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం–2026 వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా స్పెషల్ బ్రాంచి, ఎఆర్. పోలీసు అధికారులు,సిబ్బంది ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కేక్ కట్ చేసి, పోలీసు అధికారులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, స్పెషల్ బ్రాంచి, డిసిఆర్బి, ఏఆర్ విభాగం, జిల్లా పోలీసు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు,సిబ్బంది, అలాగే జిల్లాలోని డీఎస్పీలు,సీఐలు, ఎస్సైలు హాజరై జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు, పూలమొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని, జిల్లా ప్రజలకు మరింత సమర్థవంతమైన, ప్రజానుకూల సేవలు అందించే విధంగా పోలీసు శాఖ కట్టుదిట్టంగా విధులు నిర్వహించాలి. పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా, క్షేమంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎస్డీపివో దేవరాజ్ మనీష్ పాటిల్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్.శ్రీనివాసరావు, కాకినాడ స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, పెద్దాపురం ఎస్డీపివో డి. శ్రీహరి రాజు,ఎఆర్ డిఎస్పీ వి.శ్రీహరిరావు, ఆర్ఐలు,సీఐలు,ఏఆర్ ఆర్ఎస్ఐలు,ఎస్.ఐ లు ఎస్బీ సిబ్బంది,ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్కూరు లో మహిళలకు చీరలు పంపిణి

● గ్రామంలోని ఆరు చర్చి లలో మహిళలకు రూ.60 వేలు విలువగల 250 చీరలు పంపిణి





**జి.కొండూరు,జనవరి 1 (వార్తాప్రభ) :** నూతన సంవత్సరం సందర్భంగా మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు స్ఫూర్తి తో జి.కొండూరు మండల పరిధిలోని ఆత్కూరు గ్రామంలో ఉన్న ఆరు చర్చి లకు చెవుటూరు పీ ఏ సీ ఎస్ చైర్మన్ ఆత్కూరు గ్రామానికి చెందిన ఈమని మురళీ కృష్ణ తమ సొంత నిధులు వెచ్చించి మహిళలకు గురు వారం చీరలు పంపిణీ చేశారు.సుమారు రూ. 60 వేలు విలువగల 250 చీరలు ఆరు చర్చిలలో ఉన్న మహిళలకు అందజేశారు.ఈ సందర్భంగా మహిళలు ఈమని మురళీ కృష్ణ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు ఈమని శ్రీనివాసరావు,మెండెం నగేష్ మందా ఇశ్రాయేలు, మెండెం వెంకట్రావు, మందా జార్జి, గొల్లపూడి రాము, వంగూరు బాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**విజయవాడ,జనవరి 1 (వార్తాప్రభ) :** నూతన సంవత్సర వేడుకలు లో భాగంగా ఈరోజు విజయవాడ సింగ్ నగర్ లో మాధవ కృష్ణ యాదవ సంక్షేమ సంఘం అధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, బీజేపీ ఓబీసీ ఎన్ టీ ఆర్ జిల్లా అధ్యక్షుడు కందుల సుబ్రమణ్యం యాదవ్ యాదవ నాయకులు సాధం శ్రీనాథ్ యాదవ్,దానబోయిన వీర ప్రసాద్ యాదవ్, దాసరి కనకరావు యాదవ్,అమర్ యాదవ్, కాతేపల్లి గుర్నాధం యాదవ్, దండు బోయిన బసేశ్వర రావు యాదవ్,తదితరులు మరియు కార్యక్రమ నిర్వాహకులు మరక శ్రీనివాసరావు యాదవ్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సి ఎ స్ ఐ చర్చి లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**కృత్తివెన్ను,జనవరి 1 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలంలో క్రైస్తవ ప్రార్ధన మందిరలలో నూతన సంవత్సర సందడితో కిటకిటిలాడాయి ప్రతి చర్చ్ లోనూ ఎక్కువ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు మండలంలో గ్రామ గ్రామాన ప్రార్ధన మందిరాలలో ప్రత్యేక గీతాలు ఆలపించి న్యూ ఇయర్ కేకులు కట్ చేసి ఒకరి కి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు సీతనపల్లి గ్రామంలో సిఎస్ఐ చర్చి నందు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొమా ళ్లపూడి ప్యారిస్ గురువులు రెవరెండ్ ఎం స్పర్జన్ కుమార్ ఆధ్వర్యంలో ఆరాధనతో పాటు 30 కేజీల భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ మెంబర్ చింతల డానియల్ మరియు సంఘ పెద్దలు సంఘువిశ్వాసులు పాల్గొన్నారు.

## మాజీ ఏఎంసీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



**నూజివీడు,జనవరి 1 (వార్తాప్రభ) :** నూజివీడు మాజీ ఏఎంసీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాపా శ్రీనివాసరావు టీడీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా భారీ కేకులు కట్ చేసి, మిఠాయి తినిపించి ఉన్న టిడిపి కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారులు కేవీ రమణ, కె.రవి, వీవీ ప్రసాద్ -విజయవాడ,జనవరి 1 (వార్తాప్రభ) :

## పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఇంట ఘనంగా నూతన దినోత్సవ వేడుకలు..





**కృత్తివెన్ను,జనవరి 1 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గ శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ ఇంట నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. బంటుమిల్లి మండలం నాగేశ్వరావుపేట గ్రామం లో తెల్లవారుజాము నుండే ఎమ్మెల్యే స్వగృహం నందు 2026 నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు కృత్తివెన్ను, బంటుమిల్లి మండలాల కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, కొత్త సంవత్సరంలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ముందుకు సాగుదాం అన్నారు. ప్రజల ఆకాంక్షలే కూటమి పాలనకు దిక్సూచి,అని రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలపడం, పెడన ప్రజా సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయడమే నా సంకల్పం అని కాగిత తెలియజేశారు. ఈ కొత్త ఏడాది ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, ప్రజలందరికీ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలను ఎం.ఎల్.ఎ కాగిత కృష్ణ ప్రసాద్ తెలియజేశారు.....

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





**నూజివీడు,జనవరి 1 (వార్తాప్రభ) :** నూతన సంవత్సర సంబరాలు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్ధసారధి కార్యాలయంలో కూటమి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మొదటిగా భారీ కేక్ కోసి ఒకరినొకరు స్వీట్స్ పంచుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. తమ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, మంత్రివర్యులు కొలుసు పార్ధసారధి కి స్లోగాన్స్ తెలిపి తమ అభిమన్నాని తెలిపి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



**కాకినాడ, జనవరి 1 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రస్తుత ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాకినాడలో ప్రెస్ క్లబ్ లో సభ్యులు అత్యధిక స్థాయిలో హాజరయ్యారు. ముందుగా స్థానిక జయ రెసిడెన్సి టల్లో నూతన సంవత్సర వేడుకల కేకును కట్ చేసి సభ్యులకు పంచారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పిఏ రామారావు ప్రసంగించారు.కాకినాడ నగరంలో జర్నలిస్టులకు సంబంధించిన అంశాలపై ప్రసంగించారు. కాకినాడ నగరంలో విలేకరుల సంక్షేమం కోసం ప్రెస్ క్లబ్ ఎంతో కృషి చేస్తుందన్నారు. వారికి అవసరమైన వృత్తి నైపుణ్యం మెళకువలను పెంచేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సభ్యుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు రామారావు వివరించారు.అనంతరం నూతన సంవత్సర వేడుకలు కేకును కట్ చేయగా జర్నలిస్టులకు కేకులను పంచారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ప్రెస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యల హాజరై ప్రెస్ క్లబ్ పైన వారికున్న అభిమానాన్ని చాటుకున్నారు.

## ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బేరి



**శేరిలింగంపల్లి,జనవరి 1 (వార్తాప్రభ) :** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి నవీన్ యాదవ్ ను కలిసి బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ నవీన్ యాదవ్ ఆయురారోగ్యాలతో జీవించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున అత్యధిక మెజార్టీతో గెలిచిన నవీన్ యాదవ్ కు యాదవ సామాజిక వర్గానికి చెందిన బిసి నాయకుడు నవీన్ యాదవ్ కు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పదవి కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.యాదవ్ సామాజిక వర్గం తెలంగాణ రాష్ట్రంలో ఒక్క మంత్రి పదవి కూడా లేదని విచారం వ్యక్తం చేశారు. ఇప్పుడైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ లో ఘనవిజయం సాధించి నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలని బీసీ యాదవ సంఘాల బీసీ సంఘాల తరఫున కాంగ్రెస్ పార్టీని కోరారు.ఈ కార్యక్రమంలో యాదవ్ సంఘం. బీసీ నాయకులు అందెల కుమార్ యాదవ్, అశోక్ గౌడ్, కిరణ్ ముదిరాజ్, కుమార్ యాదవ్, పద్మశాలి సంఘం రమణ, తదితరులు పాల్గొని నూతన శుభాకాంక్షలు తెలిపారు.

## మండలి బుద్ధప్రసాద్ కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ...



**అవనిగడ్డ,జనవరి 1 (వార్తాప్రభ) :** అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ కార్యాలయం నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన అధికార, అనధికార ప్రముఖులతో సందడి వాతావరణం నెలకొంది.గురువారం ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గంలోని, వివిధ ప్రాంతాల్లో ఉన్న అధికారులు, కూటమి శ్రేణులు, మండలి అభిమానులు బుద్ధప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపేందుకు అవనిగడ్డ లోని ఆయన కార్యాలయానికి వెల్లువలా తరలివచ్చారు.నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారికి మండలి బుద్ధప్రసాద్, ఆయన కుమారుడు వెంకట్రామ్ సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారితో అవనిగడ్డలో సందడి వాతావరణం కనిపించింది.

# గోపికా గీతం

(తిరుప్పావై) ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం

పాశురాం - 17



అమ్బరమే, తణ్ణీరే, శోఱే అఱమ్ శెయ్యుమ్
ఎమ్బెరుమాన్ ! నన్దగోపాలా! ఎళున్దిరాయ్
కొమ్బనార్కెల్లామ్ కొళున్దే ! కులవిళక్కే
ఎమ్బెరుమాట్టి! యశోదాయ్! అఱివురాయ్!
అమ్బర మూడఱుత్తోఙ్గి యులగలన్ద
ఉమ్బర్ కోమానే ! ఉఱఙ్గాదెళున్దిరాయ్
శెమ్ పొర్కళ లడిచ్చెల్వా ! బలదేవా !
ఉమ్బియుమ్ నీయు ముఱఙ్గేలో రెమ్బావాయ్.::

వివరణ: నలుగురిని మేల్కొలుపుట – దాతృత్వ గుణం

గత పాశురంలో ద్వారపాలకుని అనుమతి పొందిన గొల్ల భామలు, ఇప్పుడు లోపలికి వెళ్లి ఒక్కొక్కరినీ మేల్కొలుపుతున్నారు.

**1. నందగోపుని మేల్కొలుపు:** ::వస్త్రలను (అంబరమే), చల్లని నీటిని (తణ్ణీరే), ఆహారాన్ని (శోఱే)... ఎవరైతే అడిగినా లేదనకుండా దానం చేసే పరమ ధార్మికుడు, మా స్వామి అయిన ఓ నందగోపా! దయచేసి మేల్కొనవయ్యా. నీ దాతృత్వమే మాకు రక్ష.::

**2. యశోదమ్మ మేల్కొలుపు:** ::పూల తీగ వంటి సున్నితమైన శరీరం కలిగిన క్ష్మలందరిలోకెల్లా శ్రేష్ఠురాలైన ఓ యశోదమ్మా! నీవు మా గొల్ల కులానికి మంగళ దీపానివి (కులవిళక్కే). మా అందరికీ యజమానురాలివి. నీ పిల్లవాడిని లేపడానికి ముందుగా నీవు తెలివి తెచ్చుకో (అఱివురాయ్). తల్లివైన నీవు లేస్తేనే కదా, మా మొర నీ బిడ్డకు చేరేది!::

**3. శ్రీకృష్ణుని మేల్కొలుపు:** ::వామనుడిగా వచ్చి, ఆకాశాన్ని చీల్చుకుని (అంబర మూడఱుత్తు) బ్రహ్మాండమంత ఎత్తుకు ఎదిగి, ముల్లోకాలను తమ పాదాలతో కొలిచిన త్రివిక్రమా! దేవదేవా (ఉంబర్ కోమానే)! ఇక నిద్ర చాలు. నీ విరాట్ రూపాన్ని మాకు చూపించి, మమ్మల్ని కరుణించడానికి నిద్రలే.::

**4. బలరాముని మేల్కొలుపు:** ::స్వచ్ఛమైన బంగారు కడియాలు (శెమ్ పొర్కళల్) పాదాలకు ధరించిన ఓ బలరామా! నీవు మరియు నీ తమ్ముడు కృష్ణుడు (ఉంబియుమ్ నీయుమ్) ఇద్దరూ కలిసి మేల్కొనండి. మీ ఇద్దరినీ జంటగా చూడాలని మేము వచ్చాము.::

సందేశం – పురుషకార తత్త్వం

ఈ పాశురం భగవంతుని ఎలా ఆశ్రయించాలో నేర్పుతుంది.

**ధర్మమే రక్ష:** అన్నం, నీరు, వస్త్రం దానం చేసే నందగోపుని ముందుగా లేపడం ద్వారా, గృహస్థ ధర్మాన్ని, దాతృత్వాన్ని ఆండాళ్ కొనియాడారు.

**తల్లి సిఫార్సు (పురుషకారం):** కృష్ణుని నేరుగా అడగడం కంటే, తల్లి యశోద ద్వారా వెళితే పని సులభమవుతుంది. భక్తి మార్గంలో అమ్మవారని (లక్ష్మీదేవిని) ఆశ్రయించడం ముఖ్యం.

**సోదర అనుబంధం:** కృష్ణుని, బలరాముని కలిపి లేపడం ద్వారా, భగవంతుని ఆయన పరివారంతో సహా సేవించాలని సూచిస్తున్నారు.

**భక్తుల పిలుపు:** ::ఓ నందగోపా, యశోదమ్మా, బలరామా! మీరందరూ మేల్కొని, ఆ గోపాలుని మాకు చూపించండి. మీ దయతో మా వ్రతాన్ని ఫలించేలా చేయండి.

// ఆండాళ్ తిరువడిగళే శరణం//

-రచయిత: వై.ఎస్. యాదవ్, చైర్మన్, జై యాదవ జై మాధవ్ ట్రస్ట్.

# ఆహార భద్రతకు అదనపు భరోసా..

● రేషన్‌కార్డుదారులకు పరిపుష్టి పోషకాల చెక్కి గోధుమపిండి ● ప్రతినెలా రూ. 20కే కిలో గోధుమ పిండి పంపిణీ ● లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి ● రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఎస్.డిల్లీరావు





**విజయవాడ, జనవరి 1 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం రూ.20కే కిలో చెక్కి గోధుమపిండి అందిస్తోందని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఎస్.డిల్లీరావు తెలిపారు.విజయవాడ అర్బన్ పరిధిలోని పటమట, ఏపీఐఐసీ కాలనీలోని చౌక ధరల దుకాణంలో కార్డుదారులకు గురువారం చెక్కి గోధుమపిండి పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఎస్.డిల్లీరావు.. పౌర సరఫరాల డైరెక్టర్ ఆర్.గోవిందరావు, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ఉపముఖ్యమంత్రి, గౌరవ మంత్రివర్యులు ప్రత్యేక సమావేశంలో చేసిన సూచనలు దిశానిర్దేశానికి అనుగుణంగా కొత్త సంవత్సరం ప్రారంభం రోజున సంక్రాంతికి ముందు ఓ మంచి కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. మంచి రాయితీతోనే నాణ్యమైన, పోషకాలతో కూడిన గోధుమ పిండిని అందించడం జరుగుతోందన్నారు. ప్రతినెలా కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన 1,850 మెట్రిక్ టన్నుల గోధుమలను తీసుకొని ప్రస్తుతం గోధుమపిండి సరఫరాకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రోలర్ మిల్లింగ్‌తో పోల్చితే స్టోన్ గ్రైండింగ్ వల్ల ఫైబర్ వంటివి తగ్గిపోకుండా ఉంటాయని.. ఈ నేపథ్యంలో మిల్లింగ్ సమయంలో పోషకాలు ఎక్కువగా నష్టపోకుండా ఉండేలా చర్యలు తీసుకొని చిక్కి గోధుమపిండిని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు జిల్లా ప్రధాన కేంద్రాల్లో సరఫరా చేస్తున్నామని.. దశల వారీగా కార్యక్రమాన్ని విస్తృతం చేయనున్నట్లు వెల్లడించారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రేషన్ పంపిణీలో ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పౌర సరఫరాల డైరెక్టర్ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత చట్టం, 2013 మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారులకు వివిధ సరుకులు పంపిణీ చేస్తున్నామని.. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి ప్రభుత్వం నాణ్యమైన పోషక సహిత గోధుమపిండిని అందించడం జరుగుతోందన్నారు. మిల్లింగ్, ప్యాకింగ్, రవాణా ఇలా ప్రతి దశలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పేదల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా ఎప్పటికప్పుడు ప్రత్యేక కార్యక్రమాలను పట్టాలకెక్కిస్తోందని.. వీటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, ఏఎస్‌వో శ్రీనివాసులు నాయుడు, జిల్లా డీలర్ల అసోసియేషన్ కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ శివప్రసాద్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్లో మౌలిక సదుపయాలకు రూ.పది వేలు సాయం అందించిన పసుపులేటి కలెక్టరుకు చెక్కు అందజేత



**కాకినాడ,జనవరి 1 (వార్తాప్రభ) :** జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ళలో మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంతో జిల్లా కలెక్టరు షాన్మోహన్ ఇచ్చిన పిలుపుమేరకు ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్ వితరణ ప్రకటించారు. తనవంతుగా రూ.10 వేలు చెక్కును జిల్లా కలెక్టరు షాన్మోహన్ కు అందజేశారు. జిల్లాలోని సంక్షేమ హాస్టల్లో సదుపాయాల కోసం కలెక్టరు ఇచ్చిన పిలుపుతో స్పందించిన పసుపులేటి శ్రీనివాస్ సొంతంగా తన వంతు పదివేల రూపాయల చెక్కును అందజేశారు. దీంతో కలెక్టరు స్పందిస్తూ పసుపులేటి శ్రీనివాస్ ఆదర్శంగా నిలిచారని అన్నారు.ఆయన తన వంతుగా సాయం అందించడం అభినందనీయమని ఇతర ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగులు కూడా తమ వంతు వితరణ ప్రకటించాలని కలెక్టరు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీ జీఓ సంఘ అధ్యక్షులు గుద్దటి రామ్మోహన్ కార్యదర్శి మూర్తి బాబు అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు సరెళ్ళ చందర్రావు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188